వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 152 విశాఖపట్నం, 26 మార్చి 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విశాఖపట్నంలో ఏపి స్పెషల్ సిఎస్ వై శ్రీ లక్ష్మి సుడిగాలి పర్యటన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ పట్టణంలో ఈ నెల 28,29 తేదీలలో జరగనున్న జి-20 అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన రాష్ట్ర మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి శనివారం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. దేశ,విదేశాల ప్రతినిధులు హాజరు కానున్న ఈ సదస్సు ఏర్పాట్లను ప్రత్యేకంగా చేస్తుంది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో అక్కడ జరుగుతున్న ఏర్పా ట్లకు సంబంధించిన వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధి కారులను అడిగి తెలుసు కున్నారు. శ్రీ లక్ష్మీ, విశాఖ ఎయిర్ పోర్ట్ లో విదేశీ ప్రముఖులకు భద్రత, ఎయిర్ పోర్ట్ దారి పొడవునా

(మిగతా 2లో)

## రాహుల్ గాంధీ పైన వచ్చిన కోర్టు తీర్పును కొన్ని రాజకీయ పార్టీలు వక్రీకరించడం విడ్డూరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని లా సన్స్ బే కాలనీ లో గల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు, బీజేపీ దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ చీఫ్ విప్ జీవీఎల్ నరసింహారావు గారు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ పైన వచ్చిన కోర్టు తీర్పును కొన్ని రాజకీయ పార్టీలు వక్రీకరించడం విడ్డూరంగా ఉందని అన్నారు.

ప్రధాన మంత్రిని కాంగ్రెస్ నాయకులు నోటి దురుసు, అహంకారంతో గత 15 ఏళ్లుగా వ్యాఖ్యలు చేస్తూనే వున్నారు. ఒక బీసీ వర్గాన్ని దొంగలుగా రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడం దారుణం అన్నారు.

కోర్టు చెప్పినా రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పక పోవడం, వ్యాఖ్యలు వెనక్కి తీసుకొనందుకే కోర్టు జైలు శిక్ష వేసిందని స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ చేస్తున్న పోరాటాన్ని ప్రజలు విశ్వసించరు అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యంను కేంద్రం పరిరక్షిస్తుంది అన్నారు. రాహుల్ గాంధీ విదేశాల్లో దేశాన్ని తక్కువ చేసి మాట్లాడడం సిగ్గు చేటు అని, ఆయన దేశ ప్రజలుకి క్షమాపణలు చెప్పాలి అని డిమాండ్ చేశారు. అవినీతి చేసిన పార్టీలు ఇప్పుడు ఏకమయ్యి సీబీఐ, ఈడీ దాడులు చేస్తుంటే తమ తప్పు లేదు అని చెప్పలేని కొన్ని పార్టీలకి నైతికత లేదు అన్నారు.

(మిగతా 2లో)

## మహిళా పక్షపాత ప్రభుత్వం మనది: సీఎం జగన్



మూడవ విడతగా రూ. 6,419.89 కోట్ల ఆర్థిక సాయాన్ని నేటి నుంచి (25-03-2023) ఏప్రిల్ 5 వరకు 10 రోజుల పాటు పండగ వాతావరణంలో 7,89,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి ఏలూరు జిల్లా దెందులూరులో శ్రీకారం చుట్టిన సీఎం వైఎస్ జగన్.

చెరగని ఆప్యాయతలు, చిక్కటి చిరునవ్వుల మధ్య ఈ రోజు మీ అన్నకు, మీ తమ్ముడికి, మీ బిడ్డకు తోడుగా నిలబడడానికి ఇక్కడికి వచ్చిన ప్రతి అక్కకూ, చెల్లెమ్మకూ, ప్రతి అవ్వాతాతలకు, ప్రతి సోదరుడు, స్నేహితుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

**మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం...**

దేవుడి దయతో ఈరోజు ప్రజలందరి చల్లని దీవెనలతో మరో మంచి కార్యక్రమాన్ని దెందులూరు నుంచి ప్రారంభిస్తున్నాం. దాదాపు 78,94,169 మంది అక్కచెల్లెమ్మలకు మంచి చేస్తూ... మరో పదిరోజుల పాటు జరగబోయే ఆసరా సంబరాల్లో రూ.6,419 కోట్లు నేరుగా బటన్ నొక్కి వారి ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుంది. ప్రతిమండలంలోనూ ఒక పండగ వాతావరణం మధ్య ప్రతి అక్కా, ప్రతి చెల్లమ్మా తాను సాధించిన విజయాలు చెబుతుంది.

**మహిళా సాధికారితకు మీరే నిదర్శనం...**

మన దెందులూరులో నా స్టేజ్ ఎదు రుగా మిమ్మల్ని చూసినప్పుడు మహిళా సాధికారతకు అద్దం పడుతూ ఉన్న ఇంతమంది అక్కచెల్లెమ్మలు స్టేజ్ మీదే కాకుండా.. నా ఎదురుగా ఉన్న అక్కచెల్లెమ్మలందరూ కూడా కనిపిస్తున్నారు. కేవలం 45 నెలల కాలంలోనే మహిళా సాధికారత విషయంలో మనందరి ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులు ఫలితాలు ఎంత గొప్పగా ఉన్నాయన్నది ఇక్కడ కనిపిస్తోంది.

ఈ రోజు వైఎస్సార్ ఆసరాగా మూడో విడతకు సంబంధించిన నిధుల విడుదల ఇక్కడ నుంచి ప్రారంభమవుతుంది. నేను ఇంతకముందు చెప్పినట్టుగా పదిరోజుల పాటు ప్రతి మండలంలోనూ ఉత్సవ వాతావరణంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. దాదాపు 78 లక్షల మందికి మంచి జరిగే ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం.

**పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు...**

డ్వాక్రా పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు అండగా ఉంటామని 2019లో నా పాదయాత్ర సందర్భంగా ప్రతి అక్కకూ, చెల్లెమ్మకూ మీ తమ్ముడిగా, అన్నగా మాటిచ్చాను. ఆ రోజు నేను... నేను విన్నాను, నేను మీ బాధలు చూశాను, నేను ఉన్నాను అని చెప్పిన మాటకు కట్టుబడి తూచా తప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి నా అక్కచెల్లమ్మలకు తోడుగా ఉంటూ వచ్చాను.

**ఇచ్చిన మాట ప్రకారం...**

ఇచ్చిన మాట ప్రకారం నా పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు 2019 మార్చి 31 వరకు ఉన్న రూ. 25,500 కోట్లకు పైగా అప్పుల ఊబిలోకి పోయి కొట్టుమిట్టాడుతున్నవారికి తోడుగా ఉంటామని చెప్పాం. ఆ మాట తప్పకుండా వారికి అండగా ఉండే కార్యక్రమం చేశాం. ఈ 78,94,169 మంది అక్కచెల్లెమ్మలకు ఇప్పటికే రెండు వాయిదాల్లో రూ.12,758 కోట్లు ఇచ్చాం. ఈ రోజు నుంచి ప్రారంభించి ఈ పదిరోజుల ఆసరా పండగ కార్యక్రమంలో భాగంగా మరో రూ.6419 కోట్ల రూపాయలు నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి నేరుగా జమ అవుతాయి.

**అసరా ద్వారా రూ.19,178 కోట్లు జమ...**

ఎక్కడా ఎవ్వడూ లంచాలు అడగడు. ఎవ్వరూ వివక్ష చూపరు. నేరుగా మీ అన్న బటన్ నొక్కిన వెంటనే నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయి. ఈ రూ.6419 కోట్లు కలుపుకుంటే రూ. 19,178 కోట్లు నేరుగా ఒక్క ఆసరా ద్వారా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి జమ అవుతుంది.ఈ కార్యక్రమం ద్వారా అక్కచెల్లెమ్మలను ఆదుకుంటూ వారికి తోడుగా ఉంటూ ప్రతి అడుగులోనూ చేయిపట్టుకుని నడిపిస్తున్నాం.

21 వ శతాబ్ధపు ఆధునిక మహిళ ఏపీ నుంచే..

ఈ రోజు దిశ యాప్ ద్వారా 26వేల మంది అక్కచెల్లెమ్మలకి మంచి జరిగింది. ఇవన్నీ మహిళలు విద్యాపరంగా, సామాజికపరంగా, ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని, బాగుపడాలని 21వ శతాబ్ధపు ఆధునిక భారతీయ మహిళ రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి మన రాష్ట్రంలోని ప్రతి ఇంటి నుంచి రావాలన్న తపన, తాపత్రయంతో ఈ 45 నెలల పాలన జరిగింది. ఈ రోజు వివిధ పథకాల ద్వారా నా అక్కచెల్లెమ్మలకు రూ.2.25 లక్షల కోట్లు సొమ్ము ఇచ్చాం.

ఇంతలా అక్కచెల్లెమ్మల గురించి ఆలోచించి, మంచి చేసిన పరిస్థితి గతంలో లేదన్న విషయాన్ని ఒక్కసారి ఆలోచన చేయండి. నా అక్కచెల్లెమ్మలకు ఇంకా మంచి జరగాలని మనసారా తపిస్తున్నాను. దేవుడి చల్లని ఆశీస్సులు మీ బిడ్డపై, ఈ ప్రభుత్వంపై ఉండాలని ఆశిస్తున్నాను అని సీఎం ప్రసంగం ముగించారు

## చెన్నైలో 9కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ : ఇద్దరి అరెస్ట్!



భారతదేశంలో డ్రగ్స్ దందా చాప కింద నీరులా విస్తరిస్తుంది. దేశంలోని ప్రధాన నగరాలలో డ్రగ్స్ దందా యదేచ్చగా కొనసాగుతుంది. ఇటీవల ముంబైలో వరుసగా భారీగా డ్రగ్స్ ను సీజ్ చేసిన ఘటనలు మరిచిపోక ముందే, తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో మరోమారు భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి.

చెన్నైలోని రెడ్ హిల్స్ ప్రాంతంలో భారీగా డ్రగ్స్ దొరికాయి. సుమారు 9 కోట్ల రూపాయల విలువ చేసే పది కేజీల మెథాంఫెటమైన్ ను చెన్నై నగర పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రెడ్ హిల్స్ సమీపంలోని పడియానల్లూర్ కు చెందిన 35 సంవత్సరాల రాజ్ కుమార్,

(మిగతా 2లో)

## ఏయూ విద్యార్థుల ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఫోటోగ్రఫీ కోర్సులో డిప్లమా చేస్తున్న విద్యార్థులు వార్షిక ప్రదర్శన ఫ్రేమ్డ్ మూమెంట్స్ 2023 ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. శనివారం ఉదయం ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో నిర్వహించిన ఫోటో గ్రఫీ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను వీసీ ప్రత్యేకంగా అభినందించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులు సొంతంగా వ్యాపార సంస్థను ప్రారంభించడానికి, ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్‌గా

(మిగతా 2లో)

## హస్త కళలను ప్రోత్సహించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హస్తకళలను ప్రోత్సాహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్, పేర్కొన్నారు. మదురవాడ లోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన గాంధీ శిల్ప బజారు, కళాత్మక చేనేత వస్త్రముల ప్రదర్శన, అమ్మకము)లను ఆయనతో పాటు ఆయన సతీమణి విశ్వాంజలి గైక్వాడ్ లు శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని చెప్పారు. భారతదేశ కళలను సంరక్షించుటకు, కాపాడుటకు, అభివృద్ధి పరచుటకు సరియైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, వాటి ఉన్నతికి హస్తకళాకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుచుటకు వారిని ప్రోత్సహించాలన్నారు. హస్త కళలను ప్రోత్సహిస్తూ వారి శ్రేయస్సు కొరకు వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోగల వివిధ రాష్ట్రముల నుండి జాతీయ అవార్డులు, రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు అనేక మంది చేతివృత్తి కళాకారులు తాము తయారుచేసిన వివిధ కళాఖండములను ఒకే వేదిక వద్దకు తీసుకువచ్చి పొందిన చేతితో తయారుచేయబడిన కళాఖండములను ప్రేమించి నిశాఖపట్నం నగర పౌరులకు కళాకారులే తమ వస్తువులను నేరుగా అమ్ముకొను సౌకర్యమును కల్పించుటయే ఈ గాంధీ శిల్ప బజారు యొక్క ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొను కళాకారులు కొనుగోలు దారుల అభిరుచికి తగ్గ ప్రసిద్ధ డిజైన్లను ప్రస్తుత వ్యాపారానికి తగినట్లుగా తయారుచేసినట్లు వివరించారు. ఈ ప్రదర్శనలో సుమారు 100 నుండి 125 మందికి పైగా వివిధ రకాల చేతివృత్తుల కళాకారులు తమ వస్తువులను ప్రదర్శన, అమ్మకమునకు ఉంచబడినట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల నుండి కలంకారి ప్రింటింగ్, పెయింటింగులు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, లేసు అల్లికలు, చెక్కతో తయారు కాబడిన వివిధ రకాల కళాకృతులు, టెర్రకోట పాటరీలు, తాటియాకులతో తయారు కాబడిన వస్తువులు, ఏలూరు తివాచీలు, కేన్ వస్తువులు, మంగళగిరి డ్రస్ మెటీరియల్స్, చీరాల చీరలు, హైదరాబాదు ముత్యాలు, నిజామాబాద్ మెమెంటోలు, బ్లాక్ మెటల్ వస్తువులు, ఉదయగిరి

(మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 26-03-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

## (మొదటి పేజీ తరువాయిలు)

### విశాఖపట్నంలో ఏపి స్పెషల్ సిఎస్ వై శ్రీ లక్ష్మి సుడిగాలి పర్యటన

సుందరీకరణ పనుల ను ఆమె పరిశీలించడం జరిగింది.మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మితో పాటు స్థానిక కలెక్టర్ మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ రాజబాబు తో కలసి సుడి గాలి పర్యటన చేస్తూ ఆ ప్రాంతంలో జరుగుతున్న పనులను ఆమె పరిశీ లించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు అనుకూలంగా ఏర్పాట్లు ప్రత్యేకంగా ఉండా లని అధికారులకు ఆమె సూచనలు చేశారు.

### రాహుల్ గాంధీ పైన వచ్చిన కోర్టు తీర్పును కొన్ని రాజకీయ పార్టీలు వక్రీకరించడం విడ్డూరం

ఢిల్లీలో లిక్కర్ స్కాం, రైల్ స్కాం పై చర్యలు వద్దు అని కొన్ని పార్టీలు ధర్నాలు చేయడం సిగ్గు చేటు అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ లో దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చడానికి వైసీపీ ప్రభుత్వం తీర్మానం ప్రవేశ పెట్టడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతి రేకిస్తుంది అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కూడా ఇలాంటి ప్రయత్నం జరిగింది అని గుర్తు చేశారు. మతం మారితే కుల ఆధారిత రిజర్వేషన్ ఎలా పొందుతారు అని ఆయన ప్రశ్నించారు. తద్వారా, నిజమైన దళితులు కి అన్యాయం జరుగుతుంది అన్నారు. ఈ విషయమై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ

సోము వీర్రాజు కూడా వ్యతిరేకిస్తూ ప్రకటన చేశారు అన్నారు. త్వరలోనే దీనిపై ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకటిం చే అవకాశం వుంది అన్నారు. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు మాత్రమే రాజ్యాంగం ప్రకారం ఎస్సీ హెూదా ఇచ్చారు అని ఆయన గుర్తు చేశారు. క్రిస్టియన్, ముస్లిం మతాలకు ఎస్సీ హెూదా ఇవ్వడం కుదరదు అన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో భాగంగానే అసెంబ్లీలో తీర్మానం చేశారని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలో ఎమర్జెన్సీ తో ప్రజా స్వామ్యాన్ని ఖూని చేసిన కాంగ్రెస్ ఇప్పుడు ప్రజా స్వామ్యం గురించి మాట్లాడడం దౌర్భాగ్యం అన్నారు.

భోజ్ పురీ హీరో, ఢిల్లీ ఉత్తర తూర్పు ఎంపీ శ్రీ మనోజ్ తివారీ మాట్లాడుతూ, తాను గతంలో బీజేపీ ఢిల్లీ అధ్యక్షునిగా పని చేశాను అని గుర్తు చేశారు. విశాఖలో ఎంపి జీవీఎల్ ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలు లో పాల్గొన్నాను. విశాఖను మినీ ఇండియాగా అభివర్ణించారు. ప్రధాని నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి నిధులు సమృద్ధిగా ఇస్తుంది అన్నారు. రాహుల్ గాంధీ దేశం నాశనానికి కంకణం కట్టు కున్నారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవినీతి రహిత పాలన అందిస్తుంది అన్నారు. ప్రధాని కులాన్ని కించ పర్చిన రాహుల్ గాంధీకి కోర్టు రెండేళ్ల జైలు శిక్ష వేసిందని గుర్తు చేశారు. రాహుల్ ఆలోచన విధానాన్ని ప్రతి భారతీయుడు వ్యతిరేకిస్తారు అన్నారు. కోర్టు చెప్పినా క్షమాపణ చెప్పక పోవడం రాహుల్ గాంధీ అహంకారానికి నిదర్శనం అన్నారు. జీ 20 సమావేశాలు విశాఖలో కూడా జరగనున్నాయి అన్నారు. తాను విశాఖలో సినిమా తారల క్రికెట్ పోటీలు లో పాల్గొన డానికి విశాఖ వచ్చాను అన్నారు. తెలుగు వారియర్స్ జట్టు లో హీరో అఖిల్ కూడా మంచి వ్యక్తి అని కొనియాడారు. ఆ జట్టుకు ఆల్ ద బెస్ట్ చెప్పారు.

మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పి వి ష్ణ కుమార్ రాజు, అధికార ప్రతినిధి శ్రీ మతి సుహాసిని ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ దిలీప్ వర్మ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### చెన్నైలో 9కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ : ఇద్దరి అరెస్ట్!

42 సంవత్సరాలు చంద్రశేఖర్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక ఈ భారీ డ్రగ్స్ స్వాధీనంపై చెన్నై నార్త్ అదనపు పోలీస్ కమిషనర్ టిఎస్ అన్బు మాట్లాడుతూ సుమారు 317 గ్రాముల మెథాంఫెటమైన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, దీనికి సంబంధించి పక్క సమాచారంతో ఇద్దరిని అరెస్ట్ చేసామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇదే ఇటీవల కాలంలో అతిపెద్ద డ్రగ్స్ సీజ్ అని ఆయన తెలిపారు. డ్రగ్ పెడలర్లు పార్టీలకు వెళ్లే వారికి, కళాశాలలు విద్యార్థులకు వీటిని విక్రయిస్తూ, వారిని డ్రగ్స్ కు బానిసలుగా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యవహారంలో వ్యాపారుల ఆర్థిక లావాదేవీల పైన కూడా విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.ఇక ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న పోలీసులు భారత్, మయన్మార్ సరిహద్దులో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు పట్టణమైన మోరే నుండి అర్జున్ అనే వ్యక్తి దీనిని అక్రమంగా రవాణా చేసినట్టు వెల్లడించారు.

ఈ సరుకు ఎక్కడినుండి వచ్చింది అన్న దానిపైన విచారణ కొనసాగుతుందని, ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారందరినీ త్వరలోనే పట్టుకుంటామని చెన్నై నార్త్ అదనపు పోలీస్ కమిషనర్ టిఎస్ అన్బు వెల్లడించారు . డ్రగ్స్ అక్రమ రవాణాను కట్టడి చేస్తూనే, మరో వైపు కళాశాలలలో, పాఠశాలలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పోలీస్ కమిషనర్ టిఎస్ అన్బు తెలిపారు.

### ఏయూ విద్యార్థుల ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం

రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు సాధించారన్నారు. ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన ఫోటోలను చూస్తే వారి ప్రతిభ ప్రస్ఫుటం అవుతోందన్నారు. కార్యక్రమంలో ఏయూ అంబేద్కర్ చైర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం ప్రదర్శన కొనసాగుతుందని, నగర వాసులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### హస్త కళలను ప్రోత్సహించాలి

ఉడెన్ కట్లరీ వస్తువులు, నిర్మల్ పెయింటింగ్లు, తదితరమైనవి ఉన్నట్లు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన చికెన్ ఎంబ్రాయిడరీ, గాజు ఆభరణములు, తివాచీలు, వివిధ ఆకృతుల లోహపు వస్తువులు, శిలలతో తయారుచేయబడిన కళాత్మక వస్తువులు, వివిధ రకాల ప్రింటింగ్ వస్త్రాలు, చిత్రపటాలు, సిల్వర్ ఫిలిగ్రీ, లక్క గాజులు, దో ప్లేస్టింగ్లు, డ్రై ఫ్లవర్స్, కేన్ వస్తువులు, బాతిక్ పెయింటింగ్లు, ఉడ్-ఇన్-లే వస్తువులు, తంజావూరు/మైసూరు పెయింటింగులు మొదలగునవి. ప్రదర్శన, అమ్మకమునకు ప్రదర్శించినట్లు చెప్పారు. ప్రదర్శన ప్రతిరోజూ ఉదయం 11 గంటలు నుండి రాత్రి 9 గంటల వరకు ఉంటాయని, శెలవు దినములలో కూడా తెరచి ఉంటాయన్నారు. ఈ ప్రదర్శన హస్తకళల అభివృద్ధి కమిషనర్ కార్యాలయములు, జౌళిశాఖ, కేంద్రప్రభుత్వం, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహాయంతో ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ) లేపాక్షి హస్తకళల ఎంపోరియమ్, విశాఖపట్నం వారి సౌజన్యంతో నిర్వహించబడుచున్నదని తెలిపారు. గాంధీ శిల్పబజారు లేపాక్షి హస్తకళలు మరియు కళాత్మక చేనేత వస్త్రాల ప్రదర్శన మరియు అమ్మకమునకు వివిధ రాష్ట్రముల నుండి వచ్చిన కళాకారులు తాము తయారుచేసిన వస్తువులను నేరుగా అమ్ముకొనుటకు విస్తృత ప్రచారం గావించి వారికి చేయూత నివ్వవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బి. విజయలక్ష్మి, హస్తకళల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వ మనోహర్, విశాఖ రూరల్ తహసీల్దార్ సనపల రమణయ్య, డిసి హెచ్ ఎడి అపర్ణ లక్ష్మి, యన్, హెచ్ పిఓ ఎం సువర్చల, లేపాక్షి మేనేజర్ కె. విజయ గౌరి, ఇన్ చార్జ్ మేనేజర్ బి. శైలజ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పని హక్కును సాధిద్దాం- ఉపాధి పథకాన్ని కాపాడుకుందాం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పని హక్కును సాధిద్దాం- ఉపాధి పథకాన్ని కాపాడుకుందాం అని అఖిల భారత గ్రామీణ, వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. సంఘం తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పార్వతీపురం మండలం, పెద బొండపల్లి పంచాయతీ కేంద్రంలో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు పన్నాగం పన్నుతున్నాయని ఆరోపించారు. అందులో భాగంగా పని వేళలు పెంచుతూ కూలీలను ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. కావున ప్రభుత్వాలు పని గంటలు కుదించి పాత విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు అందించి 200 పని దినాలు కల్పించాలని, రోజుకు 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలని అన్నారు. వీటన్నింటిపై మార్చి 23 నుంచి ఏప్రిల్ 2 వరకు ప్రచార జాత కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఏప్రిల్ 3న మండలం ఎండిఓ కార్యాలయం వద్ద, ఏప్రిల్ 17న విజయవాడ లోని ధర్నా చౌక్ వద్ద నిరసన, ధర్నా కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమాలకు మీరంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## నగరంలో పేలుదాడులు : 73 మందిపై కేసులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మార్చి 24న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు (T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా & ఆర్డర్ మరియు క్రైమ్ బీట్స్ మరియు మొబైల్స్ తో గస్తీ నిర్వహించి 309 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 73 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ఒక NDPS కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసి 09 కే.జి ల గంజాయి స్వాధీనం చేసుకున్నారు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 108 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 39 కేసులు నమోదు చేయబడ్డాయి.ఆటో వైలేషన్ కేసులు 121, ఆర్టీసీ వైలేషన్ కేసులు 03 నమోదు చేశారు,ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1836 కేసులు నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 182 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బందో బస్త నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## రెండో విడత నిధులకు ప్రతిపాదనలు పంపాలని వినతి

**ఎంవీపీ కాలనీ, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు దేవాలయాల అభివృద్ధికి ప్రసాద్ పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తుందని,అందులో భాగంగానే తొలి విడతగా సింహాచలం దేవస్థానానికి మంజూరు చేసిన 54 కోట్ల పనులను వేగవంతం చేసే విధంగా తమ వంతు సహకారం అందించాలని విశాఖ ఎంపీ ఎంవీవి సత్యనారాయణ ను సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు జాతీయ జర్నలిస్ట్ లు సంఘం కార్యదర్శి వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు కోరారు. శనివారం ఉదయం ఎంపీ ని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శ్రీను బాబు ఘనంగా సత్కరించి సింహాద్రినాథుడు జ్ఞాపిక బహుకరించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ సింహాచలం దేవస్థానానికి తొలి విడతగా 54 కోట్లు నిధులు మంజూరు చేశారని, అయితే అభివృద్ధిపనులు ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు అని ఎంపి కి వివరించారు..పర్యాటక శాఖ ద్వారా ఈ పనులు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు.ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తగిన సహకారం అందించే విధముగా కృషి చేయాలని అధికారులను శీను బాబు ఎంపీ ని కోరారు.. అలాగే రెండో విడత నిధులు మంజూరు కు కూడా కృషి చేయాలని శ్రీనుబాబు వివరించారు. ఇందుకు ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ సానుకూలంగా స్పందించి తన వంతు సహకారం అందిస్తానన్నారని శ్రీను బాబు చెప్పారు.

## మహిళలకు 50శాతం నామినేటెడ్ పోస్టులు

**దెందులూరు, (విశాఖ సమాచారమ్):** మహిళా రక్షణపై దృష్టి పెట్టిన ప్రభుత్వం దేశంలోనే లేదని సీఎం జగన్ పేర్కొన్నారు. రాజకీయంగా మహిళలను ఆదుకోవాలని ఉద్దేశంతో వారికి 50శాతం నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని చట్టం చేశామన్నారు. మహిళా భద్రత కోసం దిశా యాప్ తీసుకొచ్చామని, ఒకటి 1.17 కోట్ల మంది మహిళల చేతుల్లో దిశా యాప్ ఉందని,ఇప్పటివరకు 26 వేల మంది మహిళల సాయం పొందారని తెలిపారు.

గడిచిన 45 నెలల్లో మహిళలకు పథకాల ద్వారా ?2.25 లక్షల కోట్లు అందించమన్నారు. ఇప్పటివరకు రెండు విడతల్లో రూపాయలు 12,758.28 కోట్లు ప్రభుత్వం జమ చేసిందని, ప్రతి కుటుంబానికి 5 నుండి 10 లక్షల ఆస్తి అప్పగించామని, తమది మహిళా పక్షపాత ప్రభుత్వం అన్నారు.

పంచాయతీరాజ్ మంత్రి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ప్రతి రూపాయి అక్క చెల్లెమ్మలకు ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మహిళా సంక్షేమంలో ఇంత తపన పడుతున్న ప్రభుత్వం దేశంలో లేదన్నారు, అధే విధంగా వైయస్ఆర్ ఆసరా పథకం మూడో విడత కింద రాష్ట్రవ్యాప్తంగా లి78.94లి లక్షల మంది పొదుపు సంఘాల మహిళల ఖాతాల్లో లి?6,419.89లి కోట్ల మొత్తాన్ని లిసీఎం వైయస్ జగన్‌లి జమ చేయడం పై హర్షం వ్యక్తం చేశారు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు.

## వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ బండారు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో నీటి ప్రాజెక్ట్ లు ఆగిపోయాయి. పోలవరం ప్రాజెక్ట్ చంద్రబాబు హయాంలో 70 శాతం పూర్తి అయాయ్యి. దురదృష్టవశాత్తు జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యి పోలవరాని భ్రష్టు పట్టించి రివర్స్ పాలన లో ప్రాజెక్ట్ నిర్వీర్యం ఆయాయ్యి. సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. 71 శాతం చంద్రబాబు పోలవరం నిర్మాణం చేస్తే 4 మాసాల్లో పోలవరం పూర్తి చేయలేక ప్రజలను మభ్య పెడుతున్నారు. జలాశక్తి శాఖ చెపిన జగన్మోహన్ రెడ్డి ఈ విషయం లో కపట నాటకాలు అడుతున్నారు. కేసీఆర్ కి భయపడి ఆయనకు సాయం చేయడానికి ఆంధ్ర ప్రజల పీక కొస్తున్న దుర్మార్గపు వ్యక్తి జగన్. దొంగ వ్యాపారాలు దొంగ సూటికేసులు గురుంచి తప్ప రైతుల కోసం తెలుసా.. సన్నాసులు అసెంబ్లీ లో ఏమి చేస్తున్నారు. సరైన నీరు ఉంటేనే రాష్ట్రంలో పరిశ్రమ లు రైతులు బాగుంటారు. పోలవరంకి జరిగిన అన్యాయం పై అన్ని పార్టీల కలిసి అఖిల పక్షం గా ఏర్పడి విశాఖ నుండి పోలవరం వరకు పాదయాత్ర చేస్తాం. పోలవరం పై న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం. పల్లా శ్రీనివాస్ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ పై ముఖ్యమంత్రి స్వార్థపూరితంగా ఆలోచిస్తున్నాడు. పోలవరం డ్యాం ఎత్తు 150 అడుగుల నుంచి 135 అడుగులకు కుదించి ప్రాజెక్ట్ ను పూర్తువచేస్తున్నామని ప్రజలకు మభ్య పెడుతున్నారు. ఎత్తు తగ్గించడం వలన ఉత్తరాంధ్రకు అన్యాయం. పోలవరం ప్రాజెక్ట్ పై తెలంగాణ సీఎం కెసిఆర్ ను సంతోష పరచడానికి జగన్ వ్యవహరిస్తున్నడు. ఎత్తు తగ్గిస్తే 72 టీఎంసీ లైవ్ స్టోరేజ్ కోల్పోతున్నాం. హైట్ లో వుంటే గ్రావిటీ తో ఫ్లో వస్తాది. పోలవరం ప్రాజెక్ట్ పై అందరం కలసి పోరాటం చెయ్యడానికి సిద్ధం కావాలి.

### 27న మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక

**విజయనగరం:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి 27న ఉదయం 11-00 గంటలకు రాజాం నియోజకవర్గ పరిధిలో వంగర మండల కేంద్రంలో తహసీల్దారు కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం వై ఎస్ ఆర్ ఆసరా ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3-00 గంటలకు గుర్ల మండలం గూడెంలో పి.ఏ.సి.ఎస్. భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం గుర్ల మండల స్థాయిలో ఆసరా ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 28, 29 తేదీల్లో విశాఖలో జరిగే జి20 సదస్సుకు హాజరవుతారు.

### పంచాంగం

ఆదివారం 26-03-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

తిథి : శు. పంచమి సా. 06.58
నక్షత్రం : కృత్తిక సా. 04.29
వర్జ్యం : లేదు




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## మన్యం జిల్లాలో పర్యాటక అవకాశాలపై సర్వే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి గల అవకాశాలను న్యూ ఢిల్లీకి చెందిన బాలాజీ ఎక్సిమ్స్ సంస్థ శనివారం పలు ప్రాంతాల్లో పరిశీలించింది. పర్యాటక అధికారి ఎన్. నారాయణ రావుతో కలిసి శ్రీ బాలాజీ ఎక్సిమ్స్ సంస్థ ప్రతినిధి అమృత్ మిట్టల్ గరుగుబిల్లి మండలం మార్కొండపుట్టు, సీతంపేట మండలంలో ఉద్యానవన నర్సరీ, అడాలి వ్యూ పాయింట్ లను పరిశీలించారు. ఈ ప్రదేశాలలో పర్యాటక రంగం అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జిల్లా యంత్రాంగం అవకాశం కల్పిస్తే పెట్టుబడులు పెట్టుటకు సిద్ధమని తెలిపారు. జిల్లాలో గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండతో పాటు ఇతర వాటర్ ఫాల్స్ ప్రదేశాలు ఉన్నాయని అచ్చట పరిస్థితులు పరిశీలించాలని పేర్కొన్నారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ ను మర్యాద పూర్వకంగా కలిసి తమ ప్రాజెక్టులను వివరించామని చెప్పారు. పర్యాటక అధికారి ఎన్. నారాయణ రావు మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకంగా పెట్టుబడులు పెట్టుటకు పలు సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. శ్రీ బాలాజీ ఎక్సిమ్స్ సంస్థ ప్రతినిధి మూడు ప్రదేశాలను చూసారని పెట్టుబడులు పెట్టుటకు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ డిఇ నాయుడు, సీతంపేట ఐటిడిఎ డేటా ప్రాసెసింగ్ అధికారి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా పర్సన్స్ ప్రొటెక్షన్ బిల్లు 2023 పై ఏ.పి. ఎమ్.ఎఫ్ హర్షం

**అమరావతి:** ఛత్తీస్గఢ్ రాష్ట్రం లో మీడియా పర్సన్స్ ప్రొటెక్షన్ బిల్లు -2023 బిల్లు కు ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భుపేష్ బాగ్లే కి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. డిల్లీ బాబు రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు..2018 లో ఛత్తీస్గఢ్ రాష్ట్రం లో అసెంబ్లీ ఎన్నికల సమయం లో అక్కడి కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో రాష్ట్రంలోని జర్నలిస్టులకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకుని వస్తామని ఇచ్చిన హామీ మేరకు 2019 లో సుప్రీమ్ కోర్టు మాజీ న్యాయమూర్తి అఫ్తాబ్ అలం నేతృత్వంలో ఓ కమిటీ ని ఏర్పాటు చేసి ఇప్పుడు శాసన సభలో మీడియా పర్సన్స్ ప్రొటెక్షన్ బిల్లు -2023 కు ఆమోదం పొందడం పట్ల ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ వారం క్రితం ఆ రాష్ట్రంలో పర్యటించి నప్పుడు ముఖ్య మంత్రి భూపేష్ భాగ్లే తో కలిసి పాల్గొన్న ఐ. జే.యు సమావేశం లొ బిల్ విషయం తెలిపారని ఈ సంధ్భంగా పి. డిల్లీ బాబు రెడ్డి గుర్తు చేశారు. అలాగే ఈ లాంటి తరహా బిల్లు లను అన్ని రాష్ట్రాల లో తీసుకుని రావాల్సిన అవస్కృత వుందని వారు అభిప్రాయపడ్డారు.

## నర్సీపట్నంలో మరోసారి అయ్యన్న ఇంటికి వచ్చిన రాజమండ్రి సిఐడి పోలీసులు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 28 అయ్యన్న తనయుడు, టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఇంటి స్థలం వివాదంలో ఫోర్జరీ కేసు విషయమై గుంటూరు సిఐడి కార్యాలయంలో హాజరు కావాలంటూ నోటీసులు జారీ...

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేకే బీసీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించిన మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు...

అధికార మదంతో ఇంకెన్నాళ్ళు బీసీల గొంతు నొక్కుతారని మండిపడ్డ అయ్యన్న.

వి-శాఖ సమాచారమ్

ఆదివారం 26-03-2023

# అష్ట దిక్కుల గాలులు - లాభ నష్టాలు

**గాలులు లోని రకాలు**

బౌగోళిక పరిస్థితులను బట్టి సూర్య చంద్రుల గమనాలని బట్టి భూమి స్వరూపాన్ని ఎనమిది దిక్కులుగా విభజించారు. అన్ని దిక్కుల నుంచి వీచే గాలులు అన్ని ఒకే రకంగా ఉండవు . ఆయా దిక్కుల స్వభావాన్ని బట్టి గాలి స్వభావం మారుతుంది . అయితే అన్నివేళలా అన్ని దిక్కుల నుండి గాలులు వీచవు. ఒక్కో రుతువులో ఒక్కో దిక్కునుండి ఒక్కో రకమైన గాలులు వీస్తాయి. వాటివల్ల మానవులు మానవులకు కొంత ఆరోగ్యము , కొంత అనారోగ్యము కలుగుతాయి. ఏ గాలులు అనారోగ్యమో , ఏ గాలులు ఆరోగ్యమో తెలుసుకోవడం ప్రతి మనిషికి అవసరం.

**దక్షిణ దిక్కు గాలులు** - ఏప్రిల్ , మే నెలలలో వచ్చే వసంత మాసంలో దక్షిణ దిక్కు నుంచి గాలులు నెమ్మదిగా వీస్తాయి . ఇవి మలయ పర్వతం మీదగా వీచడం వలన ఆ పర్వతం మీద ఉన్న ఔషధాల సువాసనలు కూడా ఈ గాలులతో కలిసి వస్తాయి. ఈ మలయ పవనాలు తమ చల్లని స్పర్శతో మానవాళిని వేసవితాపం నుంచి కాపాడతాయి. ఈ గాలులని ఆస్వాదించ గలిగితే శరీరంలోని త్రిదోషాలు హరించి చక్కటి ఆరోగ్యం చేకూరుతుంది. ఈ గాలిలో తీపి , చేదు , వగరు రుచులు ఉంటాయి. ఈ కాలంలో అదే స్వభావం కలిగిన ఈశాన్య గాలులు కూడా వీస్తాయి

**నైరుతి గాలులు** - జూన్ , జూలై నెలలలో వచ్చే గ్రీష్మ రుతువు లొ నైరుతి దిక్కు నుండి గాలులు వీస్తాయి . ఈ గాలుల్లో కారం రుచి ఉంటుంది. ఇవి వేడి చేసే స్వభావం కలిగి ఉంటాయి. ఈ గాలులు వాళ్ళ ఉదర రోగాలు , పైత్య రోగాలు , మేహ రోగాలు పుడతాయి. రక్త పిత్త రోగాలు కూడా పుడతాయి. ఈ నైరుతి గాలులు సకల రోగాలుకు నిలయాలు.

**పడమర గాలులు** - ఆగస్ట్ , సెప్టెంబర్ నెలలలో ఉండే వర్ష ఋతువులో పడమర గాలులు వీస్తాయి . ఈ గాలులు వెగటుగా ఉండి వేడి చేసే స్వభావం కలిగి ఉంటాయి. అయినా గ్రీష్మ ఋతువులో నైరుతి గాలుల వలన ఏర్పడిన రక్తపిత్త వ్యాధి హరించి పొతుంది. ఎంతో కాలం నుంచి ఉన్న వివిధ వ్రణాలు మాడిపోతాయి.

**వాయువ్య దిక్కుల గాలులు** - అక్టోబర్, నవంబర్ నెలలలో ఉండే శరత్కాలంలో వాయువ్య దిక్కు నుంచి గాలులు వీస్తాయి . ఈ గాలులలో కారం , చేదు గుణాలు ఉంటాయి. తేమ ఉండదు. అందుకే ప్రసన్నంగా ఉంటాయి. అందుకే ప్రసన్నంగా ఉంటాయి. అయితే వాత వ్యాదులు కలిగించడం . వాతవ్యాదులు ఉన్నవారికి ఎక్కువ అవ్వడం ఈ గాలుల స్వభావం . కఫ రోగాలు , పైత్య రోగాలు తగ్గించి వంటిలోని చెడు నీరు తొలగించే గుణం ఈ గాలులలో ఉంది.

**తూర్పు , ఉత్తర దిక్కుల గాలులు** - డిసెంబర్ , జనవరి నెలలలో ఉండే హేమంత ఋతువులో తూర్పు దిక్కున ఉండి ఉత్తర దిక్కుకు ఈ గాలులు వీస్తాయి . తూర్పు గాలులు చలువ చేస్తాయి. కాని వీటివల్ల వాత రోగాలు , కఫ రోగాలు పైత్య రోగాలు పెరుగుతాయి. వంటి నిండా నీరు పట్టే ఉబ్బు వ్యాధి ని కలిగిస్తాయి. ఉత్తరపు గాలులు కూడా చల్లగా ఉంటాయి. ఇవి కఫాన్ని , కొవ్వుని పెంచుతాయి.

**ఆగ్నేయ గాలులు** - ఫిబ్రవరి , మార్చి నెలలలో ఉండే శిశిర ఋతువులో ఆగ్నేయ దిక్కు నుండి గాలులు వీస్తాయి . ఇవి కూడా అమిత చల్లగా ఉంటాయి. వాతవ్యాదులని పుట్టిస్తాయి. ఉబ్బు రోగాలు , వ్రణాలు ఉన్నవారిని మరింత పీడిస్తాయి.

మరిన్ని సులభ ఆయుర్వేద చిట్కాలు మరియు ఆయుర్వేద ఔషధాల వివరణాత్మకమైన సమాచారం కొరకు నేను రచించిన గ్రంథములు చదవగలరు .

**గమనిక** - నేను రాసిన " ప్రాచీన ఆయుర్వేద ఔషధాలు " మరియు " ఆయుర్వేద మూలికా రహస్యాలు " రెండు గ్రంథాలలో ఎన్నొ రహస్య చిట్కాలు , మా కుటుంబపరంగా గత 250 సంవత్సరాల నుంచి మా పెద్దవారు మాకు అందించిన ఎంతో అనుభవసారాన్ని ఈ గ్రంథాలలో అందరి అర్థం అయ్యే విధంగా సామాన్య బాషలో వివరించాను. ఇంట్లో ఉండి మరియు అందుబాటులో ఉన్న వాటితోనే పెద్ద పెద్ద రోగాలు నయం చేసుకునే విధంగా అత్యంత సులభయోగాలు మన ప్రాచీన భారతీయులు రచించిన చెట్లను బట్టి భూమిలో నీటిని కనుక్కునే విధానాలు , వృక్షాలకు ఆయుర్వేద మూలికల ఉపయోగించి దిగుబడి పెంచే వృక్షాయుర్వేద చిట్కాలు , రైతులకు ఉపయోగపడే విధంగా ఏయే నక్షత్రాలలో పంటలు వేస్తే ఫలితాల ఎక్కువుగా ఉంటాయో తిథి, నక్షత్ర, వారాలతో సహా ఇవ్వడం జరిగింది. ఆయుర్వేదం నేర్చుకోవాలి అనుకునేవారికి ఇది మంచి దిక్సూచిలా ఉపయోగపడును.

నా మూడొవ గ్రంథము నందు 50 రకాల మొక్కల గురించి అత్యంత విపులంగా ఇవ్వడం జరిగింది . ఈ మొక్కలన్నియు ప్రతి ఒక్కరికి తెలిసినవి మరియు మన ఇంటి చుట్టుపక్కల ఉన్నటువంటివే . ఈ గ్రంధములలో మీకు లభ్యమయ్యే సమాచారం మరే గ్రంథములలో లభ్యం అవ్వదని చెప్పగలను . మొక్కలను సులభముగా గుర్తించుటకు రంగుల చిత్రములు కూడా ఇవ్వడం జరిగినది . ఏయే జబ్బులకు ఎటువంటి ఆహారపదార్థాలు తీసుకోవలెనో , తీసుకోకూడదో కూడా సంపూర్ణముగా మీకు ఇందులో లభ్యం అగును . ఔషధాలు మరియు తీసుకోవాల్సిన ఆహారవిహారాలు ఒకేదగ్గర లభ్యం అగును .

ప్రాచీన ఆయుర్వేద ఔషధాలు గ్రంథము 288 పేజీలతో ఉండును . దీని విలువ 400 రూపాయలు , ఆయుర్వేద మూలికా రహస్యాలు గ్రంథము 384 పేజీలతో ఉండి 500 రూపాయలు , సర్వమూలికా చింతామణి గ్రంథము 352 పేజీలతో ఉండును . దీని విలువ 550 రూపాయలు . అందరికి అర్ధమయ్యేలా సులభ బాషలో ఉండును. గ్రాంథిక భాష ఉపయోగించలేదు .

# వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్మోహన్ రెడ్డి తమ పార్టీ నుండి ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం ద్వారా వారంతా నాలుగు సంవత్సరాలుగా పంజరంలో నుండి పైకి వచ్చిన చందంగా ఆనందోత్సవాల్లో ఉన్నారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి నియంతలను మించిన నియంతగా మాట్లాడు తున్నారని చంద్రబాబు నాయుడు వైసీపీ ఎమ్మెల్యేలను 10 నుండి 20 కోట్లకు కొనుగోలు చేశారని చెప్పడం ఈ సంవత్సరానికి ఒక పెద్ద జోక్ అని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. నలుగురు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను 2019 ఎన్నికల తర్వాత ఎన్ని కోట్లు ఇచ్చి కొనుగోలు చేశారో ప్రజలకు చెప్పాలని సజ్జల నోరు నాలిక కు అంతు పంతు లేదని ఏది తోస్తే అది మాట్లాడి వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న సమస్యలపై పక్క త్రోవ పట్టించడానికి అవినీతి మరకలతో ప్రకటనలు చేసి తప్పించుకోవడానికి చూస్తున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. సజ్జలకి జగన్ రెడ్డికి మధ్య సాఖ్యత లేనట్లు కనబడుతుందని జగన్ రెడ్డి ని నిండా ముంచడానికి సజ్జల వ్యవహార శైలి ఉందని ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందారని, పట్టభద్రులు ఎన్నికల్లోఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి సమీక్షించుకోవలసింది పోయి పట్టభద్రులు ఎన్నిక ఓట్లు మా పార్టీ వారివి కాదని చెప్పడం సజ్జల అహంకారానికి నిదర్శనమని పట్టబద్దులను అవమానించడమేనని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ వైసీపీ అని వారికి 50% పదవులు ఇచ్చామని చెప్పుకునే జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక బీసీ మహిళ చేనేత కుటుంబానికి చెందిన పంచుమర్తి అనురాధ ఎమ్మెల్సీ ఎన్నికను జగన్ రెడ్డి సజ్జల జీర్ణించుకోలేకపోతున్నారని వైసీపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటమి విషయంపై లోలోపల ఆనందం పొందుతున్నారని ఇకనైనా స్వేచ్ఛగా ఉండాలని చాలామంది ఎమ్మెల్యేలు త్వరలో బయటికి వచ్చే పరిస్థితి కనపడుతుందని నాగ జగదీష్ అన్నారు. ఇక శాసనసభలో చంద్రబాబుపై అవినీతి అక్రమాలు జరిగాయని ప్రకటనలే తప్ప జగన్ రెడ్డి తండ్రి రాజశేఖర్ రెడ్డి చంద్రబాబుపై అనేక కేసులు హైకోర్టు సుప్రీంకోర్టులో వేసి తిరిగి కేసుల ఉపసంహరించుకున్న సందర్భాలు జగన్ రెడ్డికి తెలియకపోవడం వింతగా ఉందని ఇక జగన్ రెడ్డి చంద్రబాబు 6 లక్షల కోట్లు సంపాదించారని ప్రచారం చేయడమే తప్ప అధికారంలో ఉండి నిరూపించలేకపోయారని సిగ్గుపడవలసింది పోయి అధికార మదంతో మంత్రులు ఎమ్మెల్యేలు శాసనసభలో పిచ్చి పేలాపనలు పేలుతున్నారని ఎన్నికలు ఎప్పుడు జరిగిన వైసీపీని సాగనంపడానికి జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ ,పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత "వైఎస్సార్ ఆసరా " లబ్ది సాయం విడుదల చేసిన ముఖ్యమంత్రి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 2022-23 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు మూడవ విడత నగదు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏలూరు జిల్లా, దెందులూరు నుండి ప్రారంభించారు. వైఎస్సార్ ఆసరా పథకం మూడవ విడత ఆర్థిక సహాయం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 78.94 లక్షల మంది లబ్ధిదారులకు గాను ఊరటనిస్తూ రూ. 6,419.89 కోట్లు నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు.

విశాఖపట్నం జిల్లాకు సంబంధించి వైఎస్సార్ ఆసరా పథకం కింద 2,59,231 మంది మహిళలకు మ్పొత్తం రూ.177.21 కోట్లు లబ్ధి చేకూరింది.

కాగా వైఎస్సార్ ఆసరా పథకం లబ్ది విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్సరెన్సు హాలులో జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్దిదారులకు మంజూరైన రూ. 177.21 కోట్ల మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ప్రజా ప్రతినిధులుతో కలిసి లబ్ధిదారులకు అందజేసారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా పథకం మూడవ విడత క్రింద రూ.177.21 కోట్లను 2,59,231 మంది డ్వాక్రా మహిళల ఖాతాల్లో జమచేయనున్నట్లు చెప్పారు. 10 రోజులపాటు అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కొనసాగుతుందన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు లబ్ధిపొందడం ఆనందంగా ఉందని, ప్రభుత్వం అందిస్తున్న ఆసరా నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఎవరికైనా సందేహాలు ఉన్నా, నగదు జమ కాకపోయిన సంబంధిత సచివాలయాలలో తెలియజేయాలని పేర్కొన్నారు.

భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టిన ఆ పథకం మహిళలకే చెందేలా అమలుచేయడం జరిగిందని తెలిపారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతిదీవెన, ఆసరా, చేయూతతో పాటు గృహాలను కూడా మహిళల పేరునే మంజూరుచేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఇటువంటి కార్యక్రమాలు అమలుచేయడం వలన సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందనే ఉద్దేశ్యంతో అమలుచేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు , డిసిసిబి చైర్పర్సన్ పల్లా చినతల్లి, డీఆర్డీఏ పిడి శోభారాణి ఇతర అధికారులు, పలువురు మహిళా లబ్దిదారులు పాల్గొన్నారు.

# బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని వ్యతిరేకించిన గిరిజనులు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండల కేంద్రంలో అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు ప్లకార్డులను చూపిస్తు నిరసన వ్యక్తం చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, టీడీపీ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దొన్ను దొర,అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు ఈ సందర్భంగా సివేరి అబ్రహం మాట్లాడుతూ శాసనసభలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి బోయ వాల్మీకి కులస్తుల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయం చాలా దుర్మర్గమైన విషయం ఇదేగాని జరిగితే రాష్ట్రంలో ఉన్నటువంటి సుమారుగా 35లక్షల జనాభా ఉన్న గిరిజన ప్రజలు నష్టపోతారని ఈ నిర్ణయం వల్ల అసలైన ఆదివాసీలకు గొడ్డలి పెట్టు వంటిదన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ తీర్మానాన్ని వ్యతిరేకించిన మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నిర్ణయం తీసుకోవడం ఎంత వరకు సమంజసమని తక్షణమే అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో గ్రామాలలో ఆర్థికాభివృద్ధి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుతో గ్రామాలు ఆర్థికంగా మరింత బలోపేత మౌతాయని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఈ విషయమై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకు 160 యూనిట్లు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు మంజూరైన 53 యూనిట్ల నిర్మాణ పని వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి మత్స్య సంయోజన పథకంలో 40% కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. కన్వర్జెన్సీ ఫండ్ గా 30% మంజూరు అవుతుందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన గ్రామాలలో 82 ఫిష్ ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే 25 కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలు నిర్మాణంతో మంచి ఆదాయం వస్తుందని, రైతులకు గిట్టుబాటు ధర వస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కూడా లభిస్తుంది అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ప్రభాకర్ రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మణరావు, పశు సంవర్ధక శాఖ జెడి ప్రసాదరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, డి.ఆర్.డి.ఎ. ఏపీడి డైసీ, , స్వయం సహాయక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిగుండం తొక్కి మొక్కులు తీర్చుకున్న నూకాంబిక మాలధారులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో తాకాసి వీధిలో213 సంవత్సరాలు క్రితం పుట్టలో స్వయంభుగా వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరలో భాగంగా శుక్రవారం శ్రీ నూకంబిక మాల దారులు దీక్ష పూర్తవడంతో ఆలయం వద్ద అగ్నిగుండం కు ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి తో అగ్ని నిప్పులపై నడుచుకుంటూ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ తాకాశి రాజేష్, కమిటి సభ్యులు, తాకాశి వీధి పంచాయతి పెద్దలు, తాకాశి సూర్యారావు,తాకాశి కొండలరావు, బేతి ఈశ్వరావు, తాకాశి కృష్ణ, పెద్దలు, తాకాశి నాగేష్, తాకాశి విస్సు, తాకాశి సత్యం దొర, గంగుపొవ్ మహేష్ దొర, కారుకుండి కన్నా, తాకాశి వీధి యూత్, తాకాశి వీధి ప్రజలు, పాల్గొన్నారు

# తానాంలో ఘనంగా సీతారాముల పెళ్లి రాట



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం తానం గ్రామంలో రామాలయం దగ్గర శ్రీశ్రీశ్రీసీతారాములు కళ్యాణం మహోత్సవం పురస్కరించుకొని శనివారం సర్పంచ్ కన్నూరు దేవివెంకటరమణ ,మాజీ జెడ్పిటిసి పైల జగన్నాధరావు పెళ్లి రాట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వర్రీ మంగ లక్ష్మి వసంతరావు , వార్డ్ మెంబర్స్ చీపురుపల్లి శ్రీను,జి సతీష్, పైల జానకిరావు,వర్రీ వెంకటరమణ, జి సన్యాసినాయుడు, జి సన్యాసిరావు, ఆర్ అప్పారావు , పైల అప్పారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ పైల కృష్ణారావు, సభ్యులు- ,బివిఎస్ గాంధీ,జి ముత్యాల నాయుడు, డి ఎం ఎల్ నాయుడు, జి ఎస్ నాయుడు ,పైల మహేష్,బి విశ్వేశ్వరరావు, మరియు గ్రామ పెద్దలు యువకులు , మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## కార్పొరేటర్ రామలక్ష్మి రాజశేఖర్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 10వ వార్డు , ఎస్ఐ జి నగర్ లో రోడ్లు, కాలువలు కు జీవీఎంసీ నిధులతో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రామలక్ష్మి మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కార్యదర్శి, కె సత్యనారాయణ, శ్రీరామ సేవ సంఘం, సభ్యులు, బి. పైడిరాజు, శ్రీనివాసరావు , గణపతి సన్యాసి రావు, సురేందర,బలగ సుధాకర్, సిహెచ్ శ్రీనివాస్, వెంకటరావు, మద్దిల రాజేష్, కొండమ్మ, బుజ్జమ్మ ప్రభ, శ్రీదేవి, రమా దేవి కనకమహాలష్మి, లక్ష్మి, ఖాదర్, వి అప్పారావు,రమాణిక్యాలరావు, రామచందరరావు, కనకరాజు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వ సమానత్వమే జమాతే ఇస్లామి హింద్ ముఖ్య ఉద్దేశం



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** రంజాన్ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన జమాతే ఇస్లామీ హింద్. వివరాల్లోకి వెళితే జమాతే ఇస్లామి హింద్ కాకినాడ వారి సౌజన్యంతో జమాతే ఇస్లామీ హింద్ చింతపల్లి బాధ్యుడు షేక్ రెహమాన్ ఆధ్వర్యంలో 25 నిరుపేద ముస్లిం కుటుంబాలకు 15 రకాల సామాన్లు కలిగిన రంజాన్ రైస్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ పేద ధనిక బేధం లేకుండా సర్వసమానత్వమే జమాతే ఇస్లామి హింద్ ముఖ్య ఉద్దేశంగా ప్రతి ముస్లిం కుటుంబం రంజాన్ మాసాన్ని సంతోషకరంగా జరుపుకోవాలన్న లక్ష్యంతో నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, షేక్ దర్గా, షేక్ అన్వర్, షేక్ సత్తార్, షేక్ రెహమాన్, షేక్ మున్నీర్, షేక్ నజీర్, వల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా నిధులు రూ.94.18 కోట్లు జమ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వై.ఎస్.ఆర్.ఆసరా కార్యక్రమం క్రింద మూడవ విడతలో జిల్లాలో 16,646 స్వయం సహాయక సంఘాలకు చెందిన 1,83,077 మంది సభ్యులకు రూ.94.18 కోట్లు ఆసరా నిధులు జమ అయ్యాయి. వర్చువల్ విధానంలో జరిగిన వై.ఎస్.ఆర్.ఆసరా పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శని వారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, శాసన సభ్యులు అలజంగి జోగారావు పాల్గొన్నారు. జిల్లాలో 16,646 స్వయం సహాయక సంఘాలకు చెందిన 1,83,077 మంది సభ్యులకు మూడవ విడత రూ.94.18 కోట్లు ఆసరా నిధులు జమ అయ్యాయి. మొదటి విడతలో 16,534 సంఘాలకు చెందిన 1,86,192 మంది సభ్యులకు రూ.93.52 కోట్లు, రెండవ విడతలో 16,646 సంఘాలకు చెందిన 1,88,069 మంది సభ్యులకు రూ.94.32 కోట్లు జమ అయ్యాయి. మూడు విడతల్లో రూ.314.92 కోట్లు జమ అయ్యాయి. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ మూడవ విడత ఆసరా కార్యక్రమంలో కురుపాం నియోజక వర్గంలో 4127 సంఘాలకు చెందిన మహిళకు రూ.21.02 కోట్లు, పాలకొండ నియోజక వర్గంలో 4506 సంఘాలకు చెందిన మహిళకు రూ.30.07 కోట్లు, పార్వతీపురం నియోజక వర్గంలో 4428 సంఘాలకు చెందిన మహిళకు రూ.26.45 కోట్లు, సాలూరు నియోజక వర్గంలో 3585 సంఘాలకు చెందిన మహిళకు రూ.16.64 కోట్లు జమ అయ్యాయని తెలిపారు. శాసన సభ్యులు అలజంగి జోగారావు మాట్లాడుతూ మహిళా అభివృద్ధితో దేశం అభివృద్ధి చెందుతుందని, ఆ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు మహిళల కోసం చేపడుతున్నారని అన్నారు. పేదల కలలు సాకారం చేయాలని ముఖ్య మంత్రి ఆలోచన అన్నారు.ఈ సందర్భంగా నమూనా చెక్కులను పంపిణీ చేశారు. ఆసరా పోస్టర్ ను విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మజ్జి శోభా రాణి, జెడ్పిటిసి బలగ రేవతమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, టి.పి.ఎం.యు ఎపిడి వై. సత్యం నాయుడు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యుటేషన్ల జారీలో జాప్యం తగదు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మ్యుటేషన్ల జారీ విషయంలో జాప్యం తగదని సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్ తెలిపారు. భూముల రీసర్వే పక్కాగా నిర్వహించాలని ఆయన అన్నారు. రీ సర్వేకు సంబంధించి ప్రతి మండలానికి, గ్రామానికి ప్రత్యేకంగా నియమించిన సర్వేయర్లు, రెవిన్యూ అధికారులతో శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టరు మాట్లాడుతూ ప్రస్తుతం తయారు చేసిన సర్వే రికార్డులే రానున్న తరాలకు ప్రామాణికమని తెలిపారు. పక్కాగా సర్వే నిర్వహించి సాగుదారు రైతులకు తప్పులు లేని భూ హక్కు పత్రాలను అందించాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో భూమిపై సాగులో ఉన్నవారి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. మ్యుటేషన్స్, భూ పంపకాలు మొదలైనవి పూర్తిచేస్తే పని సులభతరమవుతుందని తెలిపారు. మ్యుటేషన్స్ విషయంలో వేగవంతం ఉండాలని చెప్పారు. భూ రికార్డుల తయారీ, మ్యుటేషన్స్ విషయంలో గ్రామ రెవిన్యూ అధికారులు అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని ఆయన పేర్కొన్నారు. మ్యుటేషన్ల జారీలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, అయినప్పటికీ కొన్ని మండలంలో మ్యుటేషన్ల జారీలో జాప్యం జరుగుతోందని అన్నారు. ఇకపై ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి కె. హేమలత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల, విలేజ్ సర్వేయర్లలు, గ్రామ రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి : జేసీ




పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): అన్ని రంగాల్లో మహిళలు ముందుండా లని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గత పదిహేను రోజులుగా జరుగుతున్న వేడుకల ముగుంపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జేసీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు విద్య, వైద్య,శిశు సంక్షేమ శాఖల నుండి ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయంగా రాణిస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పడిన మన జిల్లాలో విద్యా,వైద్య,శిశు సంక్షేమ రంగాల్లో మహిళలు ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాకు మంచి పేరు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అభివృద్ధి చెందిన దేశాల్లో భారతదేశం ప్రధమ స్థానంలో ఉండాలంటే మహిళలు ముఖ్య పాత్ర వహించాలని జేసీ సూచించారు. భారతదేశం లో పూర్వం నుండి మహిళలకు చైతన్యం, సమయస్ఫూర్తి, అంకితభావం,పని పట్ల ఆసక్తి ఉందని తెలిపారు.ఉదాహరణకు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ,క్రీడా రంగం లో కరణం మల్లీశ్వరి,పి.టి ఉష, పి.వి సింధు, కోనేరు హంపి, కీర్తి చావ్లా లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరంగా మహిళలు,పురుషులు సమానమేనని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలంతా శాంతియుతంగా, ప్రశాంతంగా జీవించేందుకు ప్రతి సంవత్సరం మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి జరుపుకోవాలని సూచించిదన్నారు. ప్రతీ మహిళను గౌరవించడం మన కర్తవ్యమని,వారిని గౌరవించడం వల్ల మన వ్యక్తిత్వం పెరుగుతుందన్నారు. మహిళల భద్రతపై ఎప్పటికప్పుడు చర్యలను చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు పురస్కారాలను అందజేశారు. ఈ ముగుంపు కార్య క్రమానికి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి విజయ గౌరీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.డి.వి.రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బగాది జగన్నాధరావు, క్రీడా సాధికారత అధికారి కె.రామ్ గోపాల్, క్రీడా శాఖ జిల్లా అధికారి ఎస్.వెంకటేశ్వరావు, ముఖ్య ప్రణాళికా అధికారి వీర్రాజు, క్రీడా సాధికారత కో ఆర్డినేటర్ గాంధీ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి పూసపాటి ఆనంద గజపతి రాజు వర్ధంతి. మార్చి 26



పూసపాటి ఆనంద గజపతి రాజు విజయనగరం పూసపాటి రాజవంశీయుడు, మాజీ మంత్రి, మాన్సాస్ ట్రస్టు చైర్మన్ గా చేశారు . ఆయన 1950 జూలై17న విజయనగరం మహారాజు పి.వి.జి.రాజు, కుసుమగజపతి ప్రథమ సంతానంగా జన్మించారు. ఆయన సోదరుడు అశోక్ గజపతి రాజు, సోదరి సునీతాదేవి. ఆయన గ్వాలియర్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, మద్రాస్ లయోలా కళాశాల, అమెరికా స్టెట్సన్ వర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీల్లో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. హ్యూమనిస్టిక్ స్టడీస్ అంశంలో అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన ఇంటర్ అమెరికన్ యూనివర్సిటీ 2003లో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 2009లో ఆంధ్రా వర్సిటీ నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ అందుకున్నారు.

ఆయన 1983 లో తెలుగు దేశం పార్టీలో చేరి రాజకీయ రంగప్రవేశం చేసారు. 1983 శాసనసభ సభ్యునిగా భీమునిపట్నం శాసనసభ నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు మంత్రిగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా పనిచేశారు. ఆయన సోదరుడు కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు. ఆయన మొదట భీమిలి శాసన సభ సభ్యునిగా ఎన్నికయ్యారు. నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో ఆయన విద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు. 1984లో టీడీపీ తరపున బొబ్బిలి ఎంపీగా విజయం సాధించారు. తర్వాత ఎన్టీఆర్‌తో విభేదించి కాంగ్రెస్‌లో చేరారు. 1989 ఎన్నికల్లో బొబ్బిలి లోక్‌సభకు పోటీచేసి ఓడిపోయారు. 1991 ఎన్నికల్లో గెలుపొందారు. 1996, 1998 ఎన్నికల్లో విశాఖపట్నం లోక్‌సభకు పోటీ చేసి ఓడారు. విలువలు తగ్గిన రాజకీయాల్లో ఉండలేనంటూ 1998 నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నారు . ఆయన 'రాజకీయ అర్థశాస్త్రంలో దారితప్పిన ఆలోచనలు' అనే పుస్తకాన్ని 2014లో రాశారు. ఆయన తన తండ్రి పి.వి.జి.రాజు మరణం (1995) తర్వాత విజయనగరం విద్యా సంస్థైన మాన్సాస్ ట్రస్టుకు చైర్మన్‌గా నియమితులైనారు ఆనందగజపతి. సింహాచలం, రామతీర్థం, అరసవిల్లి, శ్రీకూర్మం, విజయనగరం పైడితల్లమ్మ తదితర 108 దేవాలయాలకు అనువంశిక ధర్మకర్తగా వ్యవహరించారు. 1972 లో ఆనంద గజపతిరాజుకు ఉమతో వివాహం జరిగింది. వీరికిద్దరు కుమార్తెలు. ఆ తర్వాత వారిద్దరూ విడిపోయారు. 1999లో సుధను ద్వితీయ వివాహం చేసుకున్నారు. వీరికొక కుమార్తె. ఆయనకు ఛాతీలో తీవ్ర నొప్పి రావడంతో చికిత్స పొందుతూ మార్చి 26 2016 ఉదయం 8.30 గంటల సమయంలో ఆయన తుదిశ్వాస విడిచారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

# జిల్లాలో ఐదు ఇసుక రీచ్‌లకు అనుమతి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఐదు ఇసుక రీచ్ లను ప్రారంభించుట జిల్లా స్థాయి ఇసుక కమిటీ అనుమతించింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శని వారం జరిగింది. సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించి, ఇసుక రీచ్ ల నుండి ఇసుక తవ్వకాలు చేపట్టవచ్చని సమర్పించిన నివేదిక మేరకు జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తెలిపింది. భామిని మండలం నులకజోడు ఇసుక రీచ్ 61,098 మెట్రిక్ టన్నులు, నేరెడి 66,912 మెట్రిక్ టన్నులు, లివిరి 61,860 మెట్రిక్ టన్నులు, తాలాడ 40,559 మెట్రిక్ టన్నులు, కొమరాడ మండలం కె.ఆర్.బి.పురం 15,561 మెట్రిక్ టన్నుల ఇసుక రీచ్ లను కమిటి ఆమోదించింది. దీనితో జిల్లాలో మొత్తం 2,45,990 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత అనే మాట తలెత్తరాదన్నారు. ఇసుక నిలువ కేంద్రాలు అవసరమగు ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా ఇసుక రవాణా కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పోలిసు శాఖను ఆదేశించారు. చెక్ పోస్టులు వద్ద, అక్రమ రవాణాకు అవకాశం ఉన్న వివిధ మార్గాలలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ పనులకు ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. వర్షాకాలంలో కూడా పనులు చేయుటకు ముఖ్యంగా ఆగస్టు నుంచి నవంబరు వరకు అవసరమగు ఇసుకను అంచనా వేసి నిల్వలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఐదు ఇసుక రీచ్ లు వెంటనే ప్రారంభించి నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా. ఓ.దిలీప్ కిరణ్, గనుక శాఖ ఉప సంచాలకులు ఎం.బాలాజీ నాయక్, సహాయ సంచాలకులు ఎస్.పి.కే. మల్లేశ్వర రావు, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, ఎం.వి.ఐ రామ్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హత్య కేసులో చిలుక సాక్ష్యం.. దోషులకు జీవిత ఖైదు విధించిన కోర్టు!



2014లో జరిగిన ఒక హత్య కేసులో చిలుక చెప్పిన సాక్ష్యం కేసులో కీలకంగా మారింది. చిలుక హత్య కేసు నిందితులను పోలీసులకు పట్టించడంతో, పోలీసులు మర్డర్ కేసును ఛేదించారు. చిలుక చేసిన పని, ఇచ్చిన ఎవిడెన్స్ వల్ల ఏకంగా దోషులకు శిక్ష కూడా పడింది.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఈ మర్డర్ కేసు వివరాల్లోకి వెళితే..

ప్రముఖ ఆగ్ర వార్తాపత్రిక ఎడిటర్ గా పనిచేసే విజయ్ శర్మ యొక్క భార్య నీలం శర్మ ఫిబ్రవరి 20, 2014వ సంవత్సరంలో హత్య గావించబడ్డారు. ఆ తర్వాత ఆమె ఇంట్లో చోరీ జరిగింది. దుండగులు ఇంట్లోని నగదు, నగలను ఎత్తుకెళ్లారు. అయితే సంఘటన స్థలానికి వెళ్ళిన పోలీసులకు నిందితులు ఎవరు అన్న దానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు దొరకలేదు. తన భార్యను ఎవరు హత మార్చారు? అన్నది విజయ్ శర్మకు కూడా మిస్టరీగానే మారింది.

ఇక ఇదే సమయంలో నీలం శర్మ మృతి తర్వాత చిలుక తినడం మానేసి భయపడుతూ గడిపింది. అది గమనించిన విజయ్ శర్మ చిలుక హత్యకు ప్రత్యక్ష సాక్షి అయి ఉంటుందని అనుమానించి చిలుక వద్ద ఒక్కొక్కరి పేరును చెబుతూ దాని రియాక్షన్ ను గమనించాడు.

అశుతోష్ గోస్వామి పేరు చెప్పగానే చిలుక వణికిపోతూ "అశు ఆయా థా" అంటూ అరవడం మొదలు పెట్టింది. ఇంట్లో పెంచుకుంటున్న పెంపుడు చిలుక నీలం శర్మ మేనల్లుడు పేరు చెప్పడంతో విజయ్ శర్మ తన భార్య మేనల్లుడిని ఒకసారి విచారించాలని పోలీసులకు తెలిపారు. దీంతో పోలీసులు అశుతోష్ గోస్వామిని ఈ కేసులో విచారిస్తే అసలు విషయం బయటపడింది.

దీంతో మేనల్లుడు అశుతోష్ గోస్వామిని విచారించిన పోలీసులు అశుతోష్ గోస్వామి అతని స్నేహితుడు రోనీ మాస్సే సహాయంతో నీలం శర్మను హత్య చేసినట్టుగా ఒప్పుకున్నాడు. నగదు, నగలు దోపిడీ చేయడం కోసమే ఇంట్లో నీలం శర్మ మాత్రమే ఉన్న సమయంలో వచ్చి, పెంపుడు కుక్కను నీలం శర్మను హతమార్చి దోపిడీకి పాల్పడినట్టుగా అశుతోష్ ఒప్పుకున్నాడు. పెంపుడు కుక్కను తొమ్మిది సార్లు, నీలం శర్మ 14 సార్లు కత్తితో పొడిచి, దోపిడీ చేసినట్టుగా అశుతోష్ ఒప్పుకోవడంతో, చిలుక చెప్పిన సాక్ష్యం నిజమైంది.

ఈ ఘటన జరిగిన ఆరు నెలల తర్వాత చిలుక చనిపోయింది. ఆ తర్వాత కరోనా మహమ్మారి సమయంలో 2020లో విజయ్ శర్మ మరణించారు. అయినప్పటికీ విజయ్ శర్మ కుటుంబ సభ్యులు ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడాలని పోరాటం చేశారు.

దీంతో తొమ్మిదేళ్ళ తర్వాత కోర్టు దోషులకు జీవిత ఖైదు విధించడంతోపాటు 72 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. అయితే చిలుక సాక్ష్యం విషయంలో చట్టంలో నిబంధన లేని కారణంగా సాక్ష్యంగా సమర్పించబడలేదు. కానీ కేసు అంతా చిలుక ఆధారంగానే సాగడం కీలక పరిణామం.

Flu Alert H3N2 ఇన్ఫ్లూయెంజా



♦ కోవిడ్-19లాగా ఉంటుంది.
♦ ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది.
ఇన్ఫ్లూయంజా-ఎ సబ్‌టైప్ H3N2

లక్షణాలు
♦ గొంతునొప్పి
♦ జ్వరం 3-5 రోజులు
♦ దగ్గు 3 వారాలు
♦ ఆయాసం (కొద్దిమందిలో)
♦ చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :
♦ హ్యాండ్‌వాష్
♦ ఫేస్‌మాస్క్
♦ గుంపులకు దూరంగా ఉండాలి.
♦ తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
♦ ఎక్కువ నీరు తాగాలి.
♦ జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెటమాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.




చేయకూడనివి
♦ షేక్‌హ్యాండ్ ఇవ్వరాదు.
♦ పబ్లిక్‌లో ఉమ్మివేయరాదు.
♦ యాంటిబయాటిక్స్ & మెడిసిన్
డాక్టర్‌ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు
ఫోన్స్:9705432038, 7000164898, 8885834586

## మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు జీతం పెంచాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మధ్యాన్న భోజన పథకం వేతనాలు పెంచాలని,పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మెనూ చార్జీలు పెంచాలి . సమస్యలు పరిష్కారం చేయాలని మధ్యాన్న భోజన నిర్వహకులు శనివారం డిమాండ్ చేసారు.తేది 25 మార్చిన పార్వతిపురం విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది ఆ యూనియన్ అధ్యక్షులు జి.తులసి శ్రామిక మహిళ నాయకురాలు వి ఇందిరా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు విస్మరించాయని దశాబ్దాలకు పనిచేస్తున్న కార్మికులకు జీతాలు పెంచడం లేదని జీతాలు పెరగడం లేదు గుర్తింపు కార్డులు ప్రమాద బీమా సౌకర్యం వంట పాత్రలు పెరుగుతున్నదారులకు అనుకూలంగా మెను చార్జీలు రిటైర్మెంట్ బెనిఫిట్ సబ్సిడీ వంట గ్యాస్ తదితర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు పావని లక్ష్మి నరసమ్మ అప్పయ్యమ్మ నారాయణమ్మ అన్నపూర్ణ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మ ల మన్మధరావు కోశాధికారి జి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నేడు వైయస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమం ద్వారా మొత్తం 6419.89 కోట్లు జమ చేయనున్న వైసీపీ ప్రభుత్వం. నేడు ఏలూరు జిల్లా దెందులూరు పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని, సీఎం వైఎస్ జగన్ ప్రారంభించడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే అలజంగి జోగారావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ వైయస్సార్ ఆసరా కార్యక్రమం లో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం నేడు మార్చి 25 నుంచి ఏప్రిల్ 5 వరకూ కొనసాగనున్నది. పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో మండలాల వారీగా వైయస్సార్ ఆసరా కార్యక్రమాలు వరుసగా మార్చి 28 న పార్వతీపురం, మార్చి 29న బలిజిపేట మరియు ఏప్రిల్ 3న సీతానగరం మండలాల పరిధిలో నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం జిల్లాలో టీడీపీ విజయోత్సవ సంబరాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నకలలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికలలో లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన శుభసందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం తెలుగుదేశం కంచుకోట అయిన కొత్తవలస నందు స్థానిక 5 వార్డు కౌన్సిలర్ కోల మధుసూదన సరిత ,సీనియర్ నాయకులు చందక దేశాలు,కోలా వెంకటరావు ఆధ్వర్యం లో ఘనంగా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిలుగా మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డీ జగదీష్ ,మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారాపురెడ్డి శ్రీదేవి సమక్షంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేయడం అయినది.ఈ విజయోత్సవ సభలో కేకే కటింగ్ చేసి తెలుగుదేశం కార్యకర్తల్లో నూతన ఉత్సాహం పెరిగింది అని ఎమ్మెల్సీ జగదీశ్ ఉత్తేజ పరిచారు.ఈ కార్యక్రమంలో పట్టణ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం అయినది.

## ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ జయప్రదం చేయండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు. కోశాధికారి గొర్ల వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులు రైతులు కష్టజీవులు ప్రజలు కోర్కెలు తీర్చాలని ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో భారీ ప్రదర్శన పోరాటంలో కార్మికులందరూ పాల్గొనాలని .మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగం సమస్య పరిష్కారం కాలేదని అధిక ధరలు తగ్గలేదని పేదరికం ఆకలి మంటలు ఆగలేదని రైతులకు గిట్టుబాటు ధర లేదని ఉపాధి చట్టాన్ని నీరవేర్యం చేస్తున్నారని కావున మోడీ అనుసరిస్తున్న ప్రజా రైతు కార్మిక వ్యతిరేక విధానాలుకి వ్యతిరేకంగా కార్యక్రమం జరుగుతుంది. అందరికీ కనీసం 26000 వేతనము కాంట్రాక్టు ఔట్సోర్సింగ్. డైలీ వేజ్. స్కీం వర్కర్లు. ఉద్యోగ భద్రత. రెగ్యులర్ చేయడం. సిపిఎస్ రద్దు. ఓ పి ఎస్ పునరుద్ధరణ ఉపాధి కూలీ 600 పట్టణ ప్రాంతానికి ఉపాధి విస్తరింప చేయాలని కార్పొరేట్లకు పెట్టుబడుదాలకు ఇస్తున్న రాయితీలను రద్దుచేసి పేద ప్రజల ఆదాయాలు పెంచాలని జరుగుతున్న ఢిల్లీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కార్మికులు వెంకటరమణ రాము నాగరాజు సునీలు తదితరులు పాల్గొన్నారు.

## దిలీప్ కుమార్‌ను పరామర్శించిన మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అస్వస్థతకు గురై నగరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శనివారం పరామర్శించారు. త్వరగా ఆయన కోలుకోవాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు.

# మహిళల ఆర్థిక స్వాతంత్ర్యానికి సంక్షేమ పథకాల అమలు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఎన్నికలకు ముందు అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నారని.. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. 2019, ఏప్రిల్ 11 నాటికి ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు రుణాల మొత్తం సొమ్మును నాలుగు విడతల్లో అందించే వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శనివారం ఏలూరు జిల్లా, దెందులూరులో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్గా కాకినాడ కలెక్టరేట్ నుంచి కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, రాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్పర్సన్ పి.అమ్మాజీ, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ ఛైర్పర్సన్ ఎ.రాజేశ్వరి, కుడా ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి తదితరులు.. అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కార్యక్రమానికి హాజరైన స్వయం సహాయక సంఘాల



మహిళలకు వైఎస్సార్ ఆసరా మెగా చెక్ అందించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఓ మంచి మార్పు అనేది మహిళలతోనే మొదలవుతుంది.. మంచి నిర్ణయం తీసుకోవడంలో మహిళలు కీలకపాత్ర పోషించాలి.. అనే ఉద్దేశంతో ప్రభుత్వం వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ లేని విధంగా గ్రామ, వార్డు వాలంటీర్ వ్యవస్థను తెచ్చి.. ప్రజలకు గౌరవం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిదని పేర్కొన్నారు. ఎవరూ ఎక్కడికీ తిరగాల్సిన అవసరం లేకుండానే పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయన్నారు. కులం, మతం, రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హత ఒక్కటే ప్రాతిపదికగా పథకాలు అందుతున్నాయన్నారు. ఆసరా లబ్ధిని అందుకుంటున్న మహిళలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎంపీ వంగా గీత తెలిపారు.

మూడో విడతలో రూ. 303.96 కోట్ల లబ్ధి: కలెక్టర్ కృతికా శుక్లా:- వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత కింద కాకినాడ జిల్లాలో 37,525 పొదుపు సంఘాల గ్రూపుల మహిళలకు రూ. 303.96 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని తెలిపారు. మొదటి విడతలో రూ. 283.45 కోట్లు, రెండో విడతలో రూ. 314.80 కోట్ల లబ్ధి చేకూరినట్లు వివరించారు. మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, యు.కొత్తపల్లి జెడ్పీటీసీ జి.తులసీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో చిరుధాన్యాల మహోత్సవం

మహిళలు తయారు చేసిన ఆహారోత్పత్తుల ప్రదర్శన

జిల్లాలో చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం : డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి

**విజయనగరం:** వై.ఎస్.ఆర్.ఆసరా మూడోవిడత నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియం వద్ద శనివారం చిరుధాన్యాల మహోత్సవం నిర్వహించి జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వయంశక్తి మహిళలు చిరుధాన్యాలతో రూపొందించిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. జిల్లాలోని అన్ని మండలాలు, మునిసిపాలిటీల నుంచి 40 స్టాళ్లు ఏర్పాటుచేసి చిరుధాన్యాలను, చిరుధాన్యాలను వినియోగించి రూపొందించిన వివిధ రకాల ఆహార ఉత్పత్తులను మహిళలు ప్రదర్శించారు. ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరంగా 2023 సంవత్సరాన్ని ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ బి.కళ్యాణ చక్రవర్తి తెలిపారు. దీనితోపాటు ప్రజల్లో చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాలపై కూడా అవగాహన కల్పించే లక్ష్యంతో ఇటువంటి ప్రదర్శనలను



ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో చిరుధాన్యాల సాగు అధికంగా వున్న జిల్లాల్లో మన జిల్లా కూడా వుందన్నారు. రైతు ఉత్పత్తి సంఘాలు, మహిళా సంఘాల ద్వారా చిరుధాన్యాల సాగు పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. నీటిలభ్యత తక్కువగా వున్న ప్రాంతాల్లోనూ ఈ పంటలు పండించేందుకు అవకాశం వున్నందున జిల్లాలో ఈ పంటల సాగుకు అనుకూల పరిస్థితులు వున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా సేంద్రీయ పద్ధతిలో చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యమిస్తున్నట్టు తెలిపారు.

ప్రజల్లో చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ఆహార ఉత్పత్తుల వినియోగం పెంచేందుకు మండలాల్లోనూ ఆహార ఉత్పత్తుల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ తెలిపారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చిరుధాన్యాల శుద్ధి యూనిట్ల ఏర్పాటుకు కూడా ఆలోచిస్తున్నామని చెప్పారు. గాజులరేగలో వున్న వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో ఆహార ఉత్పత్తులను తయారు చేయడంలో మహిళలకు శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేశామన్నారు.

మహిళలు తయారు చేసిన ఆహార ఉత్పత్తుల ప్రదర్శనను జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ సూర్యకుమారి, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆహార ఉత్పత్తులను తయారు చేసిన మహిళలను అభినందించారు. బిస్కెట్‌లు వంటి ఉత్పత్తులతో పాటు ఇళ్ల వద్ద తయారుచేసుకునే పిండివంటలు వరకు పలు రకాల పదార్థాలను మహిళలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఆహార పదార్థాలు తయారు చేసిన మణికుమారి(రేగిడి ఆమదాలవలస)కు మొదటి బహుమతి, గజపతినగరంకు చెందిన దుర్గాలక్ష్మి కి ద్వితీయ బహుమతి, గంట్యాడ మండలం ఎం.పార్వతికి తృతీయ బహుమతి అందజేశారు.

# జిల్లాలో 34,935 సంఘాలకు రూ. 276.77 కోట్లు ఆసరా

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వై.ఎస్.ఆర్. ఆసరా కార్యక్రమం క్రింద మూడవ విడతలో జిల్లాలో 34,935 స్వయం సహాయక సంఘాలకు చెందిన 3లక్షల 63 వేల 346 మంది సభ్యులకు రూ. 276.77 కోట్లు ఆసరా నిధులు జమయ్యాయని జిల్లా కలెక్టర్ పట్టన్ శెట్టి తెలిపారు. ఏలూరు జిల్లా దెందులూరు లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా జరిగిన వై.ఎస్.ఆర్.ఆసరా మూడవ విడత నిధులు పంపిణీ జమ చేసినట్లు కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎం.పి. డాక్టర్ బి.వి.సత్యవతి



పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొద టి విడతలో 34,686 సంఘాలకు చెందిన 3,61,148 మంది సభ్యులకు రూ.270.54 కోట్లు, రెండవ విడతలో 34,890 సంఘాలకు చెందిన 3,62,966 మంది సభ్యు లకు రూ.274.16 కోట్లు జమ అయ్యాయి. మొత్తం మూడు విడతల్లో రూ.821.47 కోట్లు జమ అయ్యాయని తెలిపారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ మహిళా అభివృద్ధితోనే రాష్ట్రం పురోగమిస్తుందనే సంకల్పంతో ముఖ్యమంత్రి మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. పేదల కలలు సాకారం చేయాలనే తపనతో పేదలందరికీ ఇళ్ళు పథకంలో మహిళల పేరున ఇళ్ళపట్టాలిచ్చారన్నారు. అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళల కష్టాలను అర్థం చేసుకుని వారికి అన్ని విధాలా ఆర్థికంగా తోడ్పాటు నందిస్తున్నారని తెలిపారు. అక్క చెల్లమ్మలు అన్నిరంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా వుండాలనే ఉద్దేశ్యంతోనే ఆసరా వంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఆర్థికంగా ఎన్నిఒడిదడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ పేదలు, ముఖ్యంగా మహిలకు పథకాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పథక సంచాలకులు లక్ష్మీపతి, మెప్మా పథక సంచాలకులు సరోజిని, స్వయం సహాయ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాము హంతకులను కఠినంగా శిక్షించాలి

**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** దళిత సంఘాల డిమాండ్ పిఠాపురం... తొండంగి మండలం శృంగ వృక్షం గ్రామంలో జాతరలో తొండంగి గ్రామం నకు చెందిన నడిపెల్లి రాము అనేదళిత యువకుడ్ని అధికార పార్టీ కాపు కులస్తులు హత్య చేసిన ఘటనపై స్థానిక రథాలపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో దళిత సంఘాలు నిరసన తెలియజేశారు ఈ సందర్భంగాదళిత సంఘాల నాయకులు మీడియా తో మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆంధ్రా రాష్ట్రంలో దళితుపై దాడులు నిరంతర ప్రక్రియపద్దతి గా జరుగుతున్నాయని దాడులు అరికట్టడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని జాతరకి వెళ్ళిన నడిపెల్లి రామును అగ్రవర్ణ ల వ్యక్తులు కక్షపూరితంగానే హత్య చేశారని అది తెలిసిన కూడా నిందితుల అరెస్టు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం చూపిస్తున్నారని దళితులు ఓట్లు దండుకున జగన్మోహన్ రెడ్డి దళితులపై దాడులు జరుగుతుంటే స్పందించకపోవడం చాలా బాధాకరమని కాకినాడలో సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడు హత్యలో ప్రధాన నిందితుడై అనంత బాబు కి బెల్ ఇవ్వడంతో దానిని అలుసుగా తీసుకుని ఆగ్రవర్ణాలు రెచ్చిపోయి దళితులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు హత్య జరిగి ఐదు రోజులు గడుస్తున్నా నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని తక్షణమే నిందుతులను అరెస్ట్ చేసి దర్యాప్తు చేసి కఠినంగా శిక్షించాలని లేని పక్షాన మా దళితులకే గన్నులకు లైసెన్స్ ఇస్తే మా సత్తా చూపిస్తామని సవాల్ విసిరారు ఈ కార్యక్రమంలోమాల మహానాడు పట్టణ అధ్యక్షులు వేలంగి వెంకటేష్ దళిత హక్కు ల పోరాట సమితి జిల్లా కన్వీనర్ సాకా రామకృష్ణ పిఠాపురం మహారాజా వారు కుమారుడు నాని బాబు సీకోటి అప్పన్న కట్టు ముసలయ్య కొంగేటి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జంతువుల పట్ల ప్రేమతో ఉండాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జంతువుల పట్ల ప్రేమతో ఉండాలని క్రూరత్వాన్ని ప్రదర్శించరాదని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, జంతువులపై క్రూరత్వ నివారణ కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. 1960 చట్టం ప్రకారం జంతువుల అక్రమ రవాణా చట్టవిరుద్ధమని చెప్పారు. మండలవారీగా యస్ పి సి ఏ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జంతువుల జనన రేట్ వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ జంతువుల పట్ల స్నేహ భావం, మానవత్వం కలిగి ఉండాలని, జంతువులకు ఎలాంటి హాని కలిగించ కూడదన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, జిల్లా రవాణా అధికారి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలక్ పన్నీర్ తింటే.. కిడ్నీలో రాళ్లు వస్తాయా..?



పాలక్ పన్నీర్... ఇది చాలా మంది ఫేవరెట్ డిష్ లిస్ట్‌లో కచ్చితంగా ఉంటుంది. రోటీ, నాన్, చపాతీ.. దేనిలోకైనా పాలక్ పన్నీర్ బెస్ట్ కాంబినేషన్. పిల్లలు కూడా.. లంచ్ బాక్స్‌లో పాలక్ పన్నీర్ ఉంటే మారు మాట్లాడకుంటే.. బాక్స్ ఫినిష్ చేస్తారు. పాలక్ పన్నీర్ చేయడానికి వాడే మెయిన్ ఇంగ్రీడియంట్స్.. పాలకూర, పన్నీర్‌లోనూ పోషకాలు పష్కలంగా ఉంటాయి. పన్నీర్‌లో ప్రొటీన్, విటమిన్ బి, విటమిన్ ఎ, విటమిన్ ఇ, సెలీనియం, కాల్షియం, సోడియం, పాటాషియం, ఫాస్ఫరస్, జింక్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. పాలకూరలో విటమిన్ ఎ, సి, కె , మెగ్నీషియం, ఐరన్, విటమిన్- ఏ,సి, కె. వంటివి మెండుగా ఉంటాయి. పోలిక్ యాసిడ్ , ఫైటో న్యూట్రియెంట్లు, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. ఈ పోషకాల కారణంగా.. పాలక్ పన్నీర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చాలా మంది అనుకుంటారు. కానీ, పాలకూర, పన్నీర్ కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ కాంబినేషన్ వల్ల ఐరన్ లోపం వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు. పాలకూర, పన్నీర్ కలిపి ఎందుకు తినకూడదో.. ప్వివరించారు.

పాలకూర, పన్నీర్ కాంబినేషన్ ఆరోగ్యానికి మంచిది కాదని అన్నారు. ఈ కాంబినేషన్ కారణంగా.. పాలకూరలోని పోషకాలు నాశనం అవుతాయని వివరించారు. పాలక్ పన్నీర్ కలిపి తింటే.. మన శరీరానికి ఐరన్, కాల్షియం కలిసి అందుతాయి. కాల్షియం కారణంగా, శరీరం ఐరన్‌ను గ్రహించుకోలేదు. దీంతో శరీరానికి ఐరన్ అందదు. మనం తీసుకున్న ఐరన్ వృద్ధా అవుతుంది. పాలకూర, పన్నీర్ కాంబినేషన్ వల్ల ఐరన్ లోపం వచ్చే అవకాశం ఉంది. పనీర్‌కు బదులుగా పాలకూర - బంగాళదుంప, పాలకూర - కార్న్ తీసుకోండి. ఈ కాంబినేషన్స్‌తో పాలకూరలోని పోషకాలు శరీరానికి అందుతాయి. మనం ఆరోగ్యంగా ఉండటానికి.. పోషకాహారం తీసుకుంటేనే సరిపోదని, సరైన కాంబినేషన్స్ కూడా తెలుసుకోవాలని నమామి అగర్వాల్ అన్నారు. కొన్ని ఆహార పదార్థాలలో ఉండే పోషకాలు.. వేరే ఆహారంలోని పోషకాలు శరీరం గ్రహించకుండా అడ్డుకుంటాయని వివరించారు.

**కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది..** పాలక్ పన్నీర్ కాంబినేషన్ ఎక్కువగా తింటే.. కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉందని డైటీషియన్ నమామి అగర్వాల్ హెచ్చరించారు. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్ ఉంటుంది, ఇది పన్నీర్‌లోని కాల్షియం.. శరీరం గ్రహించకుండా అడ్డుకుంటుంది. ఈ కాల్షియం కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది.

**పాలకూరతో ఇవి కలిపి తీసుకోవద్దు..** క్యాల్షియం ఎక్కువగా ఉండే ఆహారాన్ని పాలకూరతో కలిపి తినకూడదని డైటీషియన్ నమామి అగర్వాల్ సూచించారు. పాలకూరతో పెరుగు, పాలు, టోఫు తీసుకోకూడదు.

# ఈ 8 ఫుడ్స్‌లో విటమిన్ డి ఎక్కువగా ఉంటుందట..




విటమిన్ డి లోపం వల్ల శరీరంలో ఎన్నో సమస్యలు వస్తాయి. ఇది సహజంగా కొన్ని ఫుడ్స్ లో ఉంటుంది. సూర్యరశ్మి ద్వారా వస్తుంది. సూర్యరశ్మి నుంచి వచ్చే అతి నీలలోహిత కిరణాలు చర్మాన్ని తాకినప్పుడు ఇది ఉత్పత్తి అవుతుంది. ఇది శరీరంలో ఎన్నో పనులు చేస్తంది. ఎముకలు కాల్షియంను గ్రహించేలా చేస్తుంది. కండరాల, మెదడు పనితీరు బాగుండాలంటే విటమిన్ డి సరిగ్గా ఉండాలి. అందుకే విటమిన్ డి మనకి చాలా ముఖ్యం.

విటమిన్ డి లోపం..

కొన్నిసార్లు మనం ఎండకి బహిర్గతమవ్వాం. ఇంట్లోనే ఉండాల్సి వస్తుంది. అలాంటప్పుడు మనకి మన శరీరానికి సరిపడా విటమిన్ డి అందదు. అలాంటప్పుడు విటమిన్ డి లోపం ఏర్పడి బాడీ పెయిన్స్, మూడ్ స్వింగ్స్, నిద్ర సమస్యలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని ఫుడ్స్ తినొచ్చు. వీటి వల్ల బాడీకి విటమిన్ డి అందుతుంది. మరి ఎలాంటి ఫుడ్స్‌లో విటమిన్ డి ఎక్కువగా ఉంటుందో చూద్దామా..

**సాల్మన్..** ఇది చేపల్లో ఓ రకం. సాల్మన్ అనే చేపలో ఎక్కువగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. దీంతో పాటు విటమిన్ డి లెవల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తినడం వల్ల మన బాడీకి విటమిన్ డి అందుతుంది. వారంలో రెండు, మూడు సార్లైనా ఈ ఫిష్‌ని మీ డైట్‌లో భాగం చేసుకోండి.

**పాలు..** పాలు తాగడమంటే చాలా మందికి ఇష్టం ఉండదు. అందుకే వీటిని స్కిప్ చేస్తుంటారు. కానీ, నిజానికి పాలు తాగడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. దీనికి కారణం ఇందులోని కాల్షియం, విటమిన్ డి. పాలు తాగడం వల్ల విటమిన్ డి అందుతుంది. అవి ఆవు పాలు, ప్లాంట్ బేస్డ్ అంటే సోయా మిల్క్ ఇలా ఏ పాలు తాగినా విటమిన్ డి లభిస్తుంది.

**ఆరేంజెస్..** ఈ ఫ్రూట్‌లో కూడా ఎక్కువగా విటమిన్ డి ఉంటుంది. అందుకే చాలా మంది ఎముకల సమస్యలతో బాధపడేవారికి ఈ జ్యూస్, పండ్లు చాలా మంచివని చెబుతారు. అయితే, డయాబెటిస్ ఉన్నవారు మాత్రం ముందుగా డాక్టర్‌ని కన్సల్ట్ అయి వారి సూచనల ఆధారంగా వీటిని తినాలని గుర్తుపెట్టుకోండి.

**గుడ్లు..** గుడ్లు.. వీటి గురించి ఎంత చెప్పినా తక్కువే. రోజుకో గుడ్డు తినడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. వీటిలోని పోషకాలు అమోఘం. మరీ ముఖ్యంగా గుడ్డులోని పచ్చసొనలో విటమిన్ డి అధికంగా ఉంటుంది. కాబట్టి, వీటిని తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

**పుట్టగొడుగులు..** పుట్టగొడుగుల్లో కూడా విటమిన్ డి అదికంగా ఉంటుంది. వీటిని చాలా మంది పెద్దగా పట్టించుకోరు కానీ, చాలా మంచివండి ఆరోగ్యానికి. వీటితో మీరు రకరకాల రెసిపీస్ ట్రై చేసి వాటి రుచిని ఆస్వాదించొచ్చు.

**రెడ్ మీట్..** రెడ్ మీట్ కూడా కూడా చాలా మంచిది. ముఖ్యంగా లివర్ తీసుకోవడం వల్ల ఇందులో ఎక్కువగా విటమిన్ డి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. అందుకే మీరు దీనిని కూడా మీ డైట్‌లో చేర్చుకుంటే విటమిన్ డిని తీసుకున్నవారవుతారు.

**టూనా..** చేపల్లో మరో రకం టూనా.. వీటిలో కూడా ఎక్కువగా విటమిన్ డి ఉంటుంది. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల మీకు చాలా లాభాలు ఉంటాయి. కాబట్టి, ఇది కూడా విటమిన్ డికి బెస్ట్ సోర్స్ అని చెప్పొచ్చు.

**సెరల్స్..** సెరల్స్, ఓట్స్ ఇలా ఏవైనా సరే మీ బాడీలో విటమిన్ డి లెవల్స్‌ని బూస్ట్ చేస్తాయి. అయితే, మిగతా వాటితో పోలిస్తే ఇందులో మరీ ఎక్కువగా ఏం ఉండవు. కానీ, ఓ మోతాదులో ఉంటాయి.

**వీటితో పాటు..** ఈ ఫుడ్స్ తీసుకోవడం వల్ల చాలా వరకూ విటమిన్ డి అందుతుంది. వీటితో పాటు రోజులో కొంత సమయంలో ఎండలో గడపాలి. అయితే, కొన్నిసార్లు విటమిన్ డి లోపం తీవ్రంగా ఉన్నప్పుడు డాక్టర్‌ని కలవడమే ఉత్తమం. వారు మిమ్మల్ని పరీక్షించి సమస్య తీవ్రతని బట్టి మీకు మెడిసిన్ సూచిస్తారు.

# జొన్నలు తింటే.. గుండెకే కాదు, షుగర్ పేషెంట్స్‌కూ మంచిది



భారతదేశంలో బియ్యం, గోధుమ కంటే ముందే ప్రజలు జొన్నలను వారి ఆహారంగా తీసుకునేవారు. రానురాను.. జొన్నల డిమాండ్ తగ్గి.. వరి, గోధుమ మన ప్రధాన ఆహారాలుగా మారాయి. ప్రస్తుతం ప్రజలలో పోషకాహారంపై అవగాహన పెరిగి.. మళ్లీ జొన్నల డిమాండ్ పెరుగుతూ వస్తోంది. జొన్నలతో తయారు చేస్తున్న.. రొట్టెలు, జావ, కేకులు, కుక్కీలు.. ఇలా రకరకాల ఆహార పదార్థాలను ఎంజాయ్ చేస్తున్నారు. జొన్నల్లో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటు కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచుతాయి, ఇమ్యూనిటీని బూస్ట్ చేసి.. అనే అనారోగ్యాల నుంచి మనల్ని రక్షిస్తాయి. జొన్నల్లో థయామిన్, నియాసిన్, ఫోలేట్, రిబోఫ్లావిన్ వంటి విటమిన్లు మెండుగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతగానే మేలు చేస్తాయి.

**జీర్ణక్రియకు మేలు చేస్తుంది..** జొన్నల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది.. మన శరీరానికి రోజూ అవసరమయ్యే దానిలో దాదాపు 48 శాతం జొన్నల ద్వారా లభిస్తుంది. ఫైబర్ పేగుల కదలకలను ప్రోత్సహిస్తుంది. తద్వారా జీర్ణక్రియ సాఫీగా జరిగేలా తోడ్పడుతుంది. జొన్నలు తరచుగా తీసుకుంటే.. గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం, అతిసారం వంటి సమస్యలు దూరం అవుతాయి.

**ఫ్రీరాడికల్స్‌తో పోరాడుతుంది..** జొన్నలపై ఒక పొరలాంటిది ఉంటుంది. దీనిలో యాంటీక్యాన్సర్ గుణాలు ఉన్నాయి. ఇవి క్యాన్సర్‌కు కారణం అయ్యే ఫ్రీరాడికల్స్‌తో సమర్థవంతంగా పోరాడతాయి. జొన్నల్లో యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో, ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఫుడ్ సైన్స్ అండ్ ఫుడ్ సేఫ్టీలో కాంప్రహెన్సివ్ రివ్యూస్ అనే జర్నల్‌లో ప్రచురించిన ఓ అధ్యయనం ప్రకారం జొన్నలు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను బ్యాకప్ చేస్తుంది.

**రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది..** జొన్నల్లో మెగ్నీషియం, కాపర్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు ఎముకలు, కణజాలాలను బలంగా ఉంచుతాయి. జొన్నల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాలను పెంచడంలో సహాయపడుతుంది. ఇవన్నీ.. క్రమంగా రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి.

**గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి..** జొన్నల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. మంచి కొలెస్ట్రాల్ స్థాయులను పెంచడంలో జొన్నలు సహకరిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంటే.. స్ట్రోక్, గుండె సమస్యలు, గుండె పోటు వంటి ప్రమాదకర సమస్యల ముప్పు తగ్గుతుంది.

**గ్లూటెన్ ఫ్రీ..** జొన్నల్లో గ్లూటెన్ ఉండదు. గ్లూటెన్ అసహనం ఉన్నవారికి.. జీర్ణ సమస్యలు వస్తాయి. వీరికి జొన్నలు అద్భుతమైన ప్రత్యామ్నాయం. గ్లూటెన్ అసహనం కారణంగా ఉబ్బరం, నొప్పి, తిమ్మిరి వంటి జీర్ణ సమస్యలను ఎదురవుతాయి.

**బరువు తగ్గుతారు..** జొన్నల్లో ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మీ ఆహారంలో చేర్చుకుంటే.. ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉండేలా చూసుకుంటాయి. దీంతో బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

**షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..** సంక్లిష్ట కార్బోహైడ్రేట్ అయినందున, జొన్నలు నెమ్మదిగా జీర్ణం అవుతాయి. దీంతో రక్తంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా వెళ్తుంది. దీంతో బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. డయాబెటిస్‌తో బాధపడేవారికి.. జొన్నలు బెస్ట్ ఆప్షన్.

# వేసవిలో జుట్టు పాడవకుండా మీ జుట్టును ఎలా రక్షించుకోవాలి!



మండే వేసవి తాపం మొదలైంది. మనలో ప్రతి ఒక్కరూ వేసవిలో ఆరోగ్యకరమైన చర్మం మరియు జుట్టు గురించి జాగ్రత్త తీసుకోవాలి. లేకుంటే రకరకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

అయితే, వేడి మరియు తేమతో కూడిన వాతావరణం మీ జుట్టుకు హాని కలిగిస్తుంది. దీనివల్ల జుట్టు పొడిబారడం, పెళుసుదనం మరియు పెళుసుగా మారుతుంది. అందుకే ఎండాకాలంలో జుట్టును జాగ్రత్తగా చూసుకోవడం చాలా అవసరం అని అంటారు. వేసవి జుట్టు సంరక్షణ కోసం ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి.

జుట్టు శుభ్రంగా ఉంచండి మనం ప్రతిరోజూ జుట్టును శుభ్రంగా ఉంచుకోవాలి. అధిక చెమటకు కారణమయ్యే వేసవిలో తలపై చెమట మరియు నూనె పేరుకుపోయి, చుండ్రు మరియు దురదకు దారితీస్తుంది. కాబట్టి, తేలికపాటి షాంపూని ఉపయోగించడం మరియు తరచుగా దువ్వడం ద్వారా మీ జుట్టును శుభ్రంగా ఉంచండి. రక్త ప్రవాహాన్ని ఉత్తేజపరిచేందుకు గోరువెచ్చని నీటిని వాడండి మరియు తలమీద సున్నితంగా మసాజ్ చేయండి. ఇది జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.

సూర్యకాంతి నుండి రక్షించండి వేసవిలో మీరు చేయవలసిన మొదటి పని సూర్యుని నుండి మీ జుట్టును రక్షించుకోవడం. సూర్యుని యొక్క హానికరమైన UV కిరణాలు మీ జుట్టుకు గణనీయమైన నష్టాన్ని కలిగిస్తాయి. ఈ సీజన్‌లో జుట్టు పొడిగా, పెళుసుగా మరియు పొడిగా ఉంటుంది. సూర్యుని నుండి మీ జుట్టును రక్షించుకోవడానికి మీ తలపై టోపీ లేదా కొంత వస్త్రాన్ని ధరించడం మంచిది. ఇది హానికరమైన కిరణాల నుండి మీ జుట్టును రక్షించడంలో సహాయపడుతుంది.

కండిషనింగ్ చికిత్స వేసవి వేడి మీ జుట్టు పొడిబారుతుంది మరియు జుట్టు రాలడానికి కారణమవుతుంది. దీనిని ఎదుర్కోవడానికి, వారానికి ఒకసారి కండిషనింగ్ చికిత్సను వర్తించండి. అలాగే, కొబ్బరి నూనె, షియా బటర్ మరియు తేనె వంటి సహజ పదార్థాలను కలిగి ఉన్న హెయిర్ మాస్క్‌ని ఉపయోగించండి. ఇది మీ జుట్టుకు పోషణ మరియు హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది.

హెయిర్ స్టైలింగ్ సాధనాలను నివారించండి బ్లో డ్రైయర్‌లు, ఫ్లాట్ ఐరన్‌లు మరియు కర్లింగ్ ఐరన్‌లు వంటి హీట్ స్టైలింగ్ సాధనాలు వేడి వేసవి నెలల్లో మీ జుట్టుపై ప్రభావం చూపుతాయి. కాబట్టి వేసవి నెలల్లో ఈ సాధనాలను ఉపయోగించడం మానుకోండి. బదులుగా, మీ జుట్టును గాలిలో ఆరబెట్టండి. ఇది మీ జుట్టుకు హానిని తగ్గించడంలో సహాయపడుతుంది.

జుట్టును క్రమం తప్పకుండా కత్తిరించండి హెల్తీ హెయిర్‌ని మెయింటెయిన్ చేయడానికి రెగ్యులర్ హెయిర్‌కట్స్ అవసరం. ప్రతి 6-8 వారాలకు మీ జుట్టును కత్తిరించడం వల్ల చివర్లు చీలిపోవడం మరియు చిట్లడం నిరోధిస్తుంది. మరియు మీ జుట్టును అందంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవి కాలం మీ జుట్టుకు సవాలుగా ఉంటుంది. కానీ. పైన పేర్కొన్న ఈ చిట్కాలతో మీరు మీ జుట్టును అన్ని సీజన్లలో ఆరోగ్యంగా మరియు అందంగా ఉంచుకోవచ్చు. సరైన జాగ్రత్తలు తీసుకుంటే, మీ జుట్టు రాజీ పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# రాత్రిపూట మీ అరికాళ్ల మంటలకి సులువైన చిట్కాలు




ఈ మధ్యకాలంలో వివిధ రకాలుగా అనారోగ్యాలు ప్రజలను చుట్టుముడుతున్నాయి. కొన్నింటికి ఎలాంటి కారణాలు ఉండవు. అలాంటి సమస్యల్లో పాదాల సమస్యలు కూడా ఒకటి. చాలా మంది వ్యక్తులు రాత్రి పాదాలలో విపరీతమైన మంటను అనుభవిస్తారు. ఈ సమస్యను ప్రతి ఇంట్లో ఎవరో ఒకరు అనుభవం కలిగి ఉంటారు. మీ తాతలు మరియు మీ తల్లిదండ్రులు తరచుగా ప్రస్తావిస్తూ ఉంటారు. ఇలా కాళ్లు మండుతున్నాయంటే శరీరంలో ఏదో సమస్య ఉందని అర్థం. ఈ సందర్భంలో, మీరు అది ఏమిటో తెలుసుకోవాలి మరియు తదనుగుణంగా చికిత్స తీసుకోవడం ప్రారంభించాలి.

సరే, నిప్పులో కాలు పెట్టినట్లుగా పాదాలు మండిపోవడానికి కారణం ఏమిటో తెలుసా? ఒకరి శరీరంలో బి విటమిన్లు లోపిస్తే, పాదాలు చికాకు పడతాయి. అలాగే మధుమేహం, థైరాయిడ్ హార్మోన్లు తక్కువగా స్రవించడం వల్ల పాదాల్లో చికాకు ఏర్పడుతుంది.

ఇది కాకుండా, ఈ రకమైన సమస్యతో వంశపారంపర్య సమస్య ఉన్నప్పటికీ, ఆ వంశానికి చెందిన వ్యక్తులు పాదాల చికాకును ఎదుర్కొంటారు. పాదాలపై చికాకును తగ్గించడానికి కొన్ని సహజ మార్గాలు ఉన్నాయి.

ఎప్సమ్ ఉప్పులో మెగ్నీషియం సల్ఫేట్ ఉంటుంది. పాదాల చికాకు ఉన్నట్లయితే, ఈ ఎప్సమ్ సాల్ట్‌ను నీటిలో వేసి, మీ పాదాలను రోజూ కొంతసేపు ఆ నీటిలో నానబెట్టి మంచి ఉపశమనం పొందుతారు. కానీ ఎప్సమ్ సాల్ట్ ను మధుమేహ వ్యాధిగ్రస్తులు వాడితే పాదాల్లోని నరాలకు ఎక్కువ నష్టం వాటిల్లుతుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పద్ధతిని ప్రయత్నించే ముందు తమ వైద్యుడిని సంప్రదించాలి.

**కోల్డ్ వాటర్:** రాత్రిపూట మీ పాదాలు మంటలు ఎక్కువగా ఉంటే, తక్షణ ఉపశమనం పొందడానికి మీ పాదాలను ఐస్ వాటర్ లో కాసేపు నానబెట్టండి. ఇలా చేయడం వల్ల పాదాల మంట నుండి ఉపశమనం పొందుతారు.

**అల్లం:** అల్లంలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఈ అల్లం సారం నీటిలో మరియు నూనెలో కరుగుతుంది. చర్మానికి వర్తించినప్పుడు, ఇది త్వరగా గ్రహించబడుతుంది. ప్రధానంగా అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి మరియు నొప్పి ఉన్న ప్రదేశంలో అప్లై చేయడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది. ఇది పాదాల చికాకును కూడా తగ్గిస్తుంది.

**నల్ల జీలకర్ర:** డయాబెటిక్ ఫుట్ చికాకు అధిక రక్తంలో చక్కెర స్థాయి కారణంగా ఉంటుంది. కానీ బ్లాక్ ఫెన్నెల్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి మరియు ఇన్సులిన్ పెంచడానికి గొప్పగా సహాయపడుతుంది. ప్రధానంగా పాదాల్లోని నరాలకు మేలు చేస్తుంది. కాబట్టి మీ రోజువారీ ఆహారంలో కొన్ని మెంతులు జోడించడం ద్వారా, మీరు పాదాల చికాకును నివారించవచ్చు.

**తులసి:** పవిత్ర తులసి భారతదేశంలో పురాతన కాలం నుండి అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగించబడింది. ఒక అధ్యయనంలో, తులసిలోని ఔషధ గుణాలు కాళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయని కనుగొనబడింది. పాదాలలో చికాకు కలిగించే మరొక కారణం పెరిఫెరల్ నరాల దెబ్బతినడం వల్ల కలిగే నొప్పిని తగ్గించడంలో కూడా గొప్పది. కాబట్టి రోజూ తులసిని తినడం వల్ల పాదాల చికాకు తగ్గుతుంది.

**పసుపు:** పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బయోటిక్ మరియు యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. పసుపులో ప్రధానంగా కర్క్యుమిన్ ఉంటుంది. కర్క్యుమిన్ నరాలు మరియు న్యూరాన్లలోని వ్యాధులతో పోరాడుతుందని మరియు నరాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి పాదాలు చికాకుగా ఉన్నవారు పసుపు నీటితో పేస్ట్‌ను తయారు చేసి, మంచి ఫలితాల కోసం పాదాలకు రాసుకోవాలి మరియు రోజువారీ ఆహారంలో పసుపును చేర్చుకోవాలి.

**ఆపిల్ సైడర్ వెనిగర్:** యాపిల్ సైడర్ వెనిగర్ ను గోరువెచ్చని నీటిలో వేసి అందులో కాసేపు నానబెట్టడం వల్ల పాదాల చికాకు నుండి ఉపశమనం లభిస్తుంది. దీనికి శాస్త్రీయ ఆధారాలు లేవు. కానీ దీనిని ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఉపయోగిస్తున్నారు.

## నల్ల ద్రాక్ష ఖరీదెక్కువ..! ఎందుకో తెలుసా..?



దీంతో పంట సేకరణకు అధిక సమయం పడుతుంది. నల్లద్రాక్ష ప్యాకింగ్ కూడా చాలా భిన్నంగా చేయాల్సి ఉంటుంది. అది దాని ధర పెరుగుదలకు కూడా కారణమవుతుంది. ధర పెరగడానికి మరొక కారణం నల్ల ద్రాక్ష ఆరోగ్య ప్రయోజనాలు.

మనలో చాలా మంది ద్రాక్షపండ్లంటే ఎక్కువ ఇష్టపడతారు. కానీ, మార్కెట్‌లో నల్ల ద్రాక్ష ధర, పచ్చ ద్రాక్ష కంటే కొంచెం ఎక్కువగా ఉంటుంది. అలాగే, దాని రుచి కూడా కొద్దిగా భిన్నంగా ఉంటుంది, కానీ, ఆ కొద్దిపాటి రుచి తేడా ధరను కూడా ప్రభావితం చేస్తుందా? లేక ఈ పండు ఖరీదు కావడానికి మరేదైనా కారణం ఉందా?%? అనేది ఎప్పుడైనా ఆలోచించారా..?

**నల్ల ద్రాక్ష ఎందుకు ఖరీదైనది?** నల్ల ద్రాక్ష ధర ఆకుపచ్చ ద్రాక్ష కంటే ఎక్కువగా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే నల్ల ద్రాక్ష పంట దిగుబడి ప్రక్రియ కొంచెం కష్టంగా ఉంటుంది. నల్ల ద్రాక్షను కొన్ని పరిస్థితులలో మాత్రమే పండించగలుగుతారు. దీని కోసం ప్రత్యేక వాతావరణ పరిస్థితులు, ప్రత్యేక నేల అవసరం. చల్లని, చాలా వేడి వాతావరణంలో నల్ల ద్రాక్షను సాగు చేయలేరు. నల్ల ద్రాక్షకు సాపేక్షంగా ఎక్కువ శ్రద్ధ అవసరం. ఖర్చు, దిగుబడి ఈ గణన కారణంగా నల్ల ద్రాక్ష ధర పెరుగుతుంది. దీంతో పంట సేకరణకు అధిక సమయం పడుతుంది. నల్లద్రాక్ష ప్యాకింగ్ కూడా చాలా భిన్నంగా చేయాల్సి ఉంటుంది. అది దాని ధర పెరుగుదలకు కూడా కారణమవుతుంది. నల్ల ద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

పచ్చ ద్రాక్ష కంటే నల్ల ద్రాక్షకు డిమాండ్ ఎక్కువగా ఉంది. కానీ, దాని సరఫరా డిమాండ్‌ను తీర్చలేకపోతుంది. దీంతో వినియోగదారుల జేబులపై భారం పడక తప్పటం లేదు. ఇది కాకుండా, నల్ల ద్రాక్షను సాధారణంగా చేతులతో జాగ్రత్తగా తెంపాల్సి ఉంటుంది. అదే పనిని యంత్రం ద్వారా చేస్తే దాని ధరలు కొంచెం తక్కువగా ఉంటాయి. దీంతో పంట సేకరణకు అధిక సమయం పడుతుంది. నల్లద్రాక్ష ప్యాకింగ్ కూడా చాలా భిన్నంగా చేయాల్సి ఉంటుంది. అది దాని ధర పెరుగుదలకు కూడా కారణమవుతుంది.

ధర పెరగడానికి మరొక కారణం నల్ల ద్రాక్ష ఆరోగ్య ప్రయోజనాలు. నల్లద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లతో పాటు అనేక రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. విటమిన్ ఇ సహాయంతో చర్మం, జుట్టు అందం పెరుగుతుంది. కంటి చూపు బలహీనంగా ఉన్నవారు కూడా ఈ పండు తినడం వల్ల చూపు మెరుగుపడుతుంది.

# అవంతిలో ముగిసిన జాతీయ సాంకేతిక సదస్సు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):స్థానిక అవంతి కళాశాల లో రెండు రోజులపాటు SparX (Lightening of thoughts ......pathway to future) పేరుతో నిర్వహించిన జాతీయ సాంకేతిక సదస్సు 25-3-2023 అనగా శనివారం ముగిసింది. అవంతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు కార్యక్రమానికి మెకానికల్ ఇంజనీరింగ్ IIT తిరుపతి నుంచి ప్రొఫెసర్ ఇ.అనిల్ కుమార్, ఇసిఇ. డిపార్ట్మెంట్ నిట్ వరంగల్ నుంచి ప్రొఫెసర్ జె. రవికుమార్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇఇఇ. నిట్ వరంగల్ నుంచి డాక్టర్ ఎం.ఉదయ్ భాస్కర్ మరియు విశాఖపట్నం గరుడ ఎనలటిక్స్ సిఇఓ డాక్టర్ వివిఎస్-ఎస్ కిరణ్ గౌరవ అతిధులుగా హాజరయ్యారు.

మెకానికల్ ఇంజనీరింగ్ ఐఐటి తిరుపతి నుంచి ప్రొఫెసర్ ఇ.అనిల్ కుమార్ మాట్లాడుతూ వైఫల్యాలు వచ్చినప్పుడు నిరాశపడకుండా కష్టపడి పనిచేసినప్పుడు విజయం వరిస్తుందని తెలిపారు.

ఇసిఇ డిపార్ట్మెంట్ నిట్ వరంగల్ నుంచి ప్రొఫెసర్ జె.రవికుమార్ మాట్లాడుతూ గురువులు తల్లిదండ్రులు మీ మంచి కోరుకుంటారని వారి సూచనలు అనుసరించడం ద్వారా విజయాలు సాదించ గలరని తెలిపారు అలాగే మీరు తయారు చేసిన ప్రాజెక్టులను మీ జూనియర్ విద్యార్థులకు వివరించి మరింత వినూత్నమైన ప్రాజెక్టులను తయారు చేయుటకు సహాయపడాలని కోరారు.

డిపార్ట్మెంట్ ఆఫ్ ఇఇఇ నిట్ వరంగల్ నుంచి డాక్టర్ ఎం.ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు వినూత్నమైన ప్రాజెక్టులు తయారు చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించడం ద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడతారు.

విశాఖపట్నం గరుడ ఎనలటిక్స్ సిఇఓ డాక్టర్ వివిఎస్ఎస్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని అవకాశాలు మన కోసం ఎదురుచూడమని అవకాశాలు వచ్చినప్పుడే అందిపుచ్చుకోవాలని సూచించారు

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి మోహన్ రావు గారు మాట్లాడుతూ స్పార్క్స్ ఈవెంట్ ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిందని వినూత్న ఆలోచనలు ఎప్పుడు భవిష్యత్తుకు బంగారు బాట అవుతుందని చెప్పారు. విద్యార్థులలో సాంకేతిక విషయ మరియు కమ్యూనికేషన్ లో నైపుణ్యం పెంపొందించుటకు ప్రముఖ విద్యావేత్తలు మరియు పారిశ్రామిక నిపుణులు ఆహ్వానించి ప్రత్యేక ఉపన్యాసాలు నిర్వహిస్తున్నామి తెలియ చేసారు.

విద్యార్థినీ విద్యార్థులలో సాంకేతిక మరియు విషయ పరిజ్ఞానంలో నైపుణ్యాన్ని వెలికి తీసే ఉద్దేశంతో వివిధ పోటీలు నిర్వహించారు.

ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ డిపార్ట్మెంట్ లో పేపర్ ప్రజెంటేషన్ లో 4వ ఇఇఇ నుంచి మొదటి బహుమతి సాయి గణేష్, 2వ ఇఇఇ నుంచి బి షణ్ముఖ ద్వితీయ బహుమతి గెలుపొందారు. ప్రాజెక్ట్ ఎక్స్పో కు గాను 2వ డిప్లమో నుంచి యు ప్రమోద్ మరియు సోమనాథ్ మొదటి బహుమతి 4వ బి.టెక్ నుంచి జయ శ్రీ మరియు సోనిక లు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు క్విజ్ పోటీ కు గాను థర్డ్ బీటెక్ నుంచి జి కిషోర్ ప్రథమ బహుమతి 4వ బిటెక్ నుంచి వై దేవి ప్రసాద్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. పోస్టర్ ప్రజెంటేషన్ గాను ఫస్ట్ బీటెక్ నుండి ఎన్ మనోజ్ కుమార్ మొదటి బహుమతి ఫస్ట్ బీటెక్ నుంచి వై శరణ్య ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.

కంప్యూటర్ సైన్స్ విభాగం నుంచి పేపర్ ప్రజెంటేషన్ పోటీగాను థర్డ్ సిఎస్ఎం నుంచి వి స్వాతి మరియు పి వైష్ణవి ప్రథమ బహుమతి థర్డ్ సిఎస్ఇ నుంచి వి మేఘన మరియు కే ఉమా ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. కోడ్ డి-బగింగ్ పోటీ కి గాను సెకండియర్ సిఎస్ఇ నుంచి పి శ్రీనివాస్ మొదటి బహుమతి 3వ సిఎస్ఇ నుంచి ఏ మనోజ్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. కోడ్ హంటింగ్ పోటీ కు గాను 3వ సిఎస్ఇ నుంచి ఈ రాజు మొదటి బహుమతి 1వ సిఎస్ఇ నుంచి బి రాజేష్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. క్విజ్ పోటీలో సిహెచ్ మోహన్ రావు అండ్ టీం మొదటి బహుమతి వి అలేఖ్య అండ్ టీం ద్వితీయ బహుమతి గెలుపొందారు

ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ భాగం నుంచి పేపర్ ప్రజెంటేషన్ గాను 4వ బి.టెక్. నుంచి బి భావన మొదటి బహుమతి 4వ బి.టెక్. నుంచి జుబీర్ అహ్మద్ గెలుచుకున్నారు అలాగే క్విజ్ పోటీలో థర్డ్ బి.టెక్ నుంచి ఆర్ సాయికరణ్ మొదటి బహుమతి సెకండ్ డిప్లమో నుంచి ఆర్ భరత్ ద్వితీ బహుమతి గెలుచుకున్నారు.

మెకానికల్ విభాగం నుంచి పేపర్ ప్రజెంటేషన్ గాను థర్డ్ బీటెక్ నుంచి వై కోమల్ రామ్ ప్రథమ బహుమతి సెకండ్ బీటెక్ నుంచి పి పవన్ కుమార్ మరియు కే వాసు ద్వితీ బహుమతి గెలుచుకున్నారు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీగాను థర్డ్ బీటెక్ నుంచి ఎన్ సీతారాం మరియు పి.పవన్ కుమార్ కు ప్రథమ బహుమతి సెకండ్ బిటెక్ నుంచి పి కృప రక్షణ మరియు బి.హర్షవర్ధన్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. టెక్నికల్ క్విజ్ పోటీకి గాను థర్డ్ బీటెక్ నుంచి వివిఎస్ఎ లోహిత్ కుమార్ ప్రథమ బహుమతి జి వివేక్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.

పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది. అనంతరం అవంతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. మోహన్ రావు గారు అతిథులను సాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమానికి వివిధ శాఖధిపతులు అధ్యాపకులు 2000 మంది విద్యార్థిని విద్యార్థులు ఎ.ఓ డానియల్ రాజు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి చిరుధాన్యాలు అవసరం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆరోగ్యానికి చిరుధాన్యాలు అవసరం ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. చిరుధాన్యాలలో మానవ ఆరోగ్యానికి అవసరమైనటువంటి కాల్షియం, ఇనుము, మెగ్నిషియం, భాస్వరం అనే ఖనిజాలు ఎక్కువ మొత్తంలో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. చిరుధాన్యాలపై వివిధ శాఖల అధికారులతో శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాలలో కొవ్వు తక్కువ శాతంలో ఉండటం వలన రక్తంలో కొవ్వు శాతాన్ని తగ్గిస్తుందని తెలిపారు. రక్తపోటుతో బాధపడేవారికి ఇవి మంచి ఆహారంగా ఉపయోగపడతాయని, చిరుధాన్యాలపై పొరల్లో ఉన్న ఖనిజాలు ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. చిరుధాన్యాలు యొక్క ప్రాముఖ్యత, మానవ ఆరోగ్యం అనే విషయం పైన వ్యాసరచన పోటీలు మండలాల స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. చిరుధాన్యాల ఆహార పదార్థాలను స్టాల్స్ లలో అమ్మకానికి, ప్రదర్శనకు పెట్టే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో చిరు ధాన్యాలపై దృష్టి సారించాలని, మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి రమణ, టి.పి.ఎం.యు ఏపిడి వై. సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకి, బెంతు ఒరియాల రిజర్వేషన్లపై పాడేరులో నిరసన



పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా పడేరులో బీజేపీ గిరిజన గిరిజన మోర్చా విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి మరియు గిరిజన మోర్చా రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులు,నాయకులు అధ్యక్షన జరిగిన సమావేశంలో బోయ వాల్మీకి ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో చేసిన తీర్మానం వెనక్కి తీసుకోవాలని డిమెండ్ చేశారు, ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బీసీ-%రూ% జాబితాలో ఉన్న బోయ వాల్మీకిలను %హు% జాబితాలో చేరుస్తూ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేయడం దారుణమన్నారు.సమజికమగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన గిరిజనేతరులను ఎస్టీ రిజర్వేషన్ కల్పించడంతో నిజమైన ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.ప్రభుత్వం చర్యలు వలన నిజమైన గిరిజనులు భూములు అన్యాక్రాంతమౌతాయిని విద్య,ఉద్యోగం, ఉపాధి అవకాశాలులో అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. రాజకీయ పదవులు కోల్పోతారని రాజకీయ,అధికార పెత్తనం పెరిగి గిరిజనులు తమ ప్రాంతాల్లో నిరాశ్రయులయులు మారుతారన్నారు.గిరిజనుల పట్ల జగన్ అన్యాయం చేస్తున్నారన్నారు.7గురు %మీూా% లు ,ఒక ఎంపీ గిరిజనులు గెలిపించి వై సి పి బ్రాహ్మరథం పట్టినా గిరిజనులు పట్ల కనీసం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు చూపకుండా అన్యాయం చేస్తున్నారని ఉమామహేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేసారు.వెంటనే వై సి పి పార్టీ ధ్వారా గెలిచిన గిరిజన ఎంపీ, %మీూా% లు,జడ్పీటీసీ,ఎంపీటీసీ మరియు సర్పంచులు న్యాతిక బాధ్యత వహించి వారి పదవికి రాజీనామా చేయాలని కోరారు.తీర్మానాన్ని వెనక్కి తీసుకొని రద్దు చేసేవరకు బీజేపీ గిరిజన మోర్చా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు,ఉత్తరాంధ్ర జోనల్ గిరిజన మోర్చా కురుసా రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బోనంగి బాలయ్య పడల్,కదుళ్ళ శ్రీనివాసులు, కాకరి చిన్నయ్య,రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు నందోలి ఉమామహేష్,మినుములు గోపాల్ పాత్రుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు బొండ్ల చిరంజీవి,జిల్లా యువ మోర్చా అధ్యక్షులు లకే భాస్కర్,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కిరి ప్రభాకర్,మండల అధ్యక్షులు సాగేని బాలక్రిష్ణ మరియు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# డౌన్ సిండ్రోమ్‌పై అవగాహన కార్యక్రమం




చీడికాడ, (విశాఖ సమాచారమ్): మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సహిత విద్యా విభాగం వనరుల గదిలో మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు ఎం.జయలక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో డౌన్ సిండ్రోమ్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం .జయలక్ష్మి మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ అనేది పూర్తిగా జన్యు సంబంధమైన వ్యాధి అని, ఈ వ్యాధి క్రోమోజోముల అపసవ్యత వలన వస్తుంది అని అన్నారు. ప్రతి మనిషిలో 23 జతల క్రోమోజోములు ఉంటాయి. అంటే మొత్తం 46 క్రోమోజోములు ఉంటాయి. అయితే డౌన్ సిండ్రోమ్ ఉన్న గర్భస్థ శిశువుల్లో వారి క్రోమోజోముల్లోని 21వ జతలో ఒక క్రోమోజోమ్ అదనంగా ఉంటుంది. అంటే రెండు ఉండాల్సిన చోట మూడు క్రోమోజోములు ఉంటాయి. 47 క్రోమోజోములు ఉంటాయి. అప్పుడు ఆ అదనపు క్రోమోజోమ్ బిడ్డల అసాధారణ ఎదుగుదలకు కారణం అవుతుంది. దీని ఫలితంగా శారీరక, మానసిక ఎదుగుదల సరిగా ఉండదు. ఇలా డౌన్ సిండ్రోమ్‌తో మన దేశంలో ఏటా 13 లక్షల మంది జన్మిస్తున్నారని, మేనరిక వివాహాల వలన ,

తల్లి వయసు 35 ఏళ్ల కన్నా ఎక్కువ ఉంటే వారికి పుట్టే పిల్లలు ఇలా డౌన్ సిండ్రోమ్‌తో పుట్టే అవకాశం ఉన్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎర్రయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు గోవిందరావు, విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

# పిహెచ్ సిలలో డాక్టర్ల నిర్లక్ష్యం సహించేది లేదు



పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ల నిర్లక్ష్యాన్ని సహించబోనని, డాక్టర్లు అందుబాటులో ఉంటూ రోగులకు సేవలు అందించాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. శనివారం పాడేరు డివిజన్ ఫరిదిలోని 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ అధికారులతో కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ, నాన్ కమ్యూనికబుల్ వ్యాధుల స్క్రీనింగ్స్ సక్రమంగా నిర్వహించాలని, సంబంధిత పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తక్కువగా స్క్రీనింగ్ నిర్వహించిన మెడికల్ అధికారులను కారణాలు అడిగి తెలుసుకున్నారు. పిహెచ్ సి మెడికల్ అధికారులు క్రమం తప్పకుండ ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించాలని, ఎఎన్ఎంలు, ఆశాలతో సమావేశాలు నిర్వహించి వారికి స్క్రీనింగ్ పట్ల అవగాహన కల్పించాలని, ఆదేశించారు. అదేవిధంగా షెడ్యూల్ ప్రకారం పూర్తి స్థాయిలో ఇమ్యునైజేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని,బిసిజి, ఒపివి, మీజిల్స్ తదితర అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జనన రిజిష్టర్లలో పిల్లల వివరాలు నమోదు చేయాలని, హై రిస్క్ గర్భిణీల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు సంబంధించి ఎఎన్ఎంలతో సంతకాలు చేయించి నివేదక సమర్పించాలని ఆదేశించారు.

హై రిస్క్ గర్భిణీల ప్రసవాలకు తగు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, అవసరమైతే వారి భర్తలతో చర్చించి ముందుగానే ఆసుపత్రి, బర్త్ వేయిటింగ్ కేంద్రాలకు రవాణా సౌకర్యం కల్పించి తరలించాలని ఆదేశించారు. గర్భిణీల వివరాలు జనని సురక్ష యోజనలో అప్ లోడ్ చేయాలని, వారికి అందాల్సిన పారితోషికం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే పిహెచ్ సి ఫరిధిలో అదార్ కేంద్రం ఏర్పాటు చేస్తామని కలక్టర్ తెలిపారు. ఇక నుండి ప్రతి రెండు వారాలకు సమీక్ష నిర్వహించటం జరుగుతుందని, తదుపరి సమావేశానికి పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశానికి ఆలస్యంగా హాజరైన ఆర్.వి నగర్, సుంకరిమెట్ట, భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ అధికారులకు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో డిఎంహెచ్ఓ డా. జమాల్ భాషా, జిల్లా క్షయ నియంత్రణాదికారి డా. విస్వేసర నాయుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

## రామజోగి పేట మృతుల కుటుంబాలకు కలెక్టర్ ఆర్థిక సాయం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 22వ తేది బుధవారం అర్ధరాత్రి విశాఖ నగరం కలెక్టరేట్ సమీపంలోని రామ జోగిపేటలో మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో మృతి చెందిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లికార్జున డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ - సంజీవిని నిధి నుండి తక్షణ సహాయం అందజేసారు.

శనివారం ఉదయం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ప్రమాదంలో మరణించిన సాకేటి దుర్గా ప్రసాద్, సాకేతి అంజలి కుటుంబానికి పది వేల రూపాయల చొప్పున ఇరవై వేల రూపాయలు చెక్కును, బీహార్ కు చెందిన రాముల్లా సాహ్ కుటుంబానికి పదిహేను వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టరు అందజేశారు. ఘటన కు సంబంధించి నివేదికను ప్రభుత్వానికి పంపడం జరిగిందని, ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే పూర్తి నష్ట పరిహారం అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు.

## వాటర్ షెడ్ పనులు సద్వినియోగం చేసుకోవాలి



పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం, (విశాఖ సమాచారమ్): వాటర్ షెడ్ పనులు సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ అన్నారు. గుమ్మలక్ష్మి పురం మండలం ఎస్.కె.పాడు, జె.కె.పాడు, కురుపాం మండలం టిక్కాబాయి లలో శని వారం ప్రాజెక్టు అధికారి పర్యటించారు. ఎస్.కె.పాడు, జె.కె.పాడులలో ఉద్యానవన నర్సరీ శిక్షణా కేంద్రం తనిఖీ చేశారు. జె.కె.పాడులో పర్యాటకంగా ప్రతిపాదించిన చెరువు అభివృద్ధి పనులు, వాటర్ షెడ్ పనులు పరిశీలించారు. చెరువు గట్టు బలోపేతం పనులు చేపట్టాలని ఆయన సూచించారు. గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడుతూ వాటర్ షెడ్ పనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టార్పాలిన్లు, ఆయిల్ ఇంజిన్ లు కావాలని గ్రామస్తులు కోరారు. గుమ్మలక్ష్మి పురంలో గిరిజన సహకార సంస్థ డిపోను పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతూ విక్రయాలను గూర్చి ఆరా తీశారు. గిరిజనులకు నిత్యావసరాలు మరింత చేరువ చేయాలని సూచించారు. కురుపాం మండలం టిక్కాబాయి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ప్రాజెక్టు అధికారి విద్యా భోధనలో ప్రమాణాలు పరిశీలించారు. డిజిటల్ తరగతి గదులు, వివిధ రికార్డులను తనిఖీ చేశారు. డిజిటల్ తరగతి గదులు విద్యార్థులకు బాగా ఉపయోగపడాలని ఆయన సూచించారు. విద్యార్థులకు వాస్తవ దృక్పథం మేరకు బోధన అందించాలని ఆయన ఆదేశించారు. ఆహార పదార్థాల తయారీ, నాణ్యతలో రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారి జె. శాంతీశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు..

# పార్వతీపురం బైపాస్ ఫ్లైఓవర్ మరమ్మత్తులు పూర్తి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్యే జోగారావు ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన ఫ్లైఓవర్ వంతెన రహదారిపై గుంతలు పూడ్చి మరమ్మత్తులు పూర్తి చేసిన అర్&బి అధికారులు వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రదేశాలలో ప్రమాద హెచ్చరిక బోర్డు పెట్టమని అధికారులకు ఎమ్మెల్యే జోగారావు ఆదేశించారు. ఫ్లైఓవర్ వంతెన రహదారి మరమ్మత్తులు పూర్తి చేసుకోవడంతో సంతోషం వ్యక్తం చేస్తు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్న వాహన చోదకులు, ప్రయాణికులు ఇటీవల కాలంగా పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం లో గల బైపాస్ ఫ్లైఓవర్ వంతేన రోడ్డుపై పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న పరిణామాలను నిశితంగా పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక దృష్టి సారించిన ఆయన సంబంధిత అర్&బి శాఖ అధికారులతో సమస్య పరిష్కారంపై ఇటీవల చర్చించడం జరిగినది. రోడ్డు మరమ్మత్తులకు గురి కావడం చేత అటు వైపుగా ప్రయాణిస్తున్న వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడిన సంఘటనలలో ఇటీవల ఒకరిద్దరు ప్రాణాలను సైతం కోల్పోవడం జరిగింది అని, ఈ విసయాన్ని చాలా తీవ్రంగా తీసుకుని తక్షణమే రహదారి మరమ్మత్తులు పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించడం జరిగినది. ఎమ్మెల్యే ఆదేశాలను తక్షణం అమలు చేసే దిశగా అడుగులు వేసిన అర్&బి శాఖ అధికారులు ఫ్లైఓవర్ వంతెన రహదారిపై గల గుంతలను బిటితో పూడ్చి పూర్వ స్థితికి రహదారి తీసుకు రావడం జరిగినది. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాలు అనంతరం పార్వతీపురం చేరుకున్న ఎమ్మెల్యే రోడ్డు మరమ్మత్తు పనులను ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మొత్తం ఫ్లైఓవర్ వంతెన మూడు వైపులా గల రహదారులలో ఏటువంటి గుంతలు



లేకుండా నిర్మాణం పూర్తి చేయాలని అలానే ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రదేశాలలో ప్రమాద హెచ్చరిక బోర్డులు యార్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించడం జరిగినది. ఫ్లైఓవర్ వంతెన రహదారి మరమ్మత్తులు పూర్తి చేసుకోవడంతో వాహన చోదకులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పరిశీలనలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఐ గున్నేశ్వరరావు, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు, అర్&బి శాఖ అధికారులు ఈఈ, డిఈ, వార్డు కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు వెంట పాల్గొన్నారు.

# నేడు ఏయూలో ఆడియో మ్యూజిక్ స్టూడియో ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వ విద్యాలయానికి ఆదివారం మధ్యాహ్నం ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్ థమన్ రానున్నారు. ఏయూలో సెయింట్ లూక్స్ సంస్థతో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆడియో ఇంజనీరింగ్ మ్యూజిక్ స్టూడియోను థమన్ ప్రారంభించనున్నారు. ఏయూ సహకారంతో ఆడియో ఇంజనీరింగ్, మ్యూజిక్ ప్రొడక్షన్ స్టూడియోను సెయింట్ లూక్స్ సంస్థ ఏర్పాటు చేసింది తొలి దశలో ఇప్పటికే దాదాపు రూ 3 కోట్ల వ్యయంతో విద్యార్థులకు ఉపయుక్తంగా ప్రాక్టికల్ ట్రైనింగ్ స్టూడియో, డిజిటల్ క్లాస్‌రూమ్‌లను నిర్మించారు. వీటిని ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు సినీదర్శకుడు థమన్ ప్రారంభోత్సవం చేసి విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకువస్తారు.

దాదాపు రూ 15 కోట్ల వ్యయంతో మూడు దశల్లో దీనిని ఏర్పాటు చేస్తున్నామని సెయింట్ లూక్స్ సంస్థల చైర్మన్ ప్రీతం లూక్స్ తెలిపారు. రెండో దశలో డాల్బీ అట్మాస్ స్టూడియోను నిర్మిస్తున్నామని, ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు సైతం ప్రారంభించామన్నారు. విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ అందించే విధంగా అధునాతన కంప్యూటర్ ల్యాబ్, ఫిల్మ్ ఎడిటింగ్, స్టూడియో నిర్మాణం జరుపుతున్నట్లు చెప్పారు.

విశ్వవిద్యాలయ స్థాయిలో ఆడియో ఇంజనీరింగ్ కోర్సులను అందిస్తున్న తొలి విశ్వవిద్యాలయంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలుస్తుంది. చిత్ర పరిశ్రమకు అవసరమైన ఎడిటర్‌లు, సౌండ్ ఇంజనీర్లు, డాల్బీ అట్మాస్ మిక్సింగ్, సంగీతకారులు, గాయకులు తయారు కావడానికి ఇది వేదికగా నిలుస్తుందని సంగీత దర్శకుడు ఆశీర్వాద్ లూక్ అన్నారు.

# అనకాపల్లిలో నేడు చాగంటి ప్రవచనం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 26న శ్రీ వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం ప్రముఖ ప్రవచకులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చే ఆధ్యాత్మిక ప్రసంగంఏర్పాటు చేయబడినది అని వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె.వి విష్ణుమూర్తి తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు రావు గోపాలరావు కళా కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో భాగవత కథ శ్రవణం, మానవజన్మ సార్థకతకు సోపానం. అనే అంశాలపై చాగంటి వారు ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ప్రజలను ఆయన కోరారు.

# సామూహిక గృహ సముదాయలు నిర్వహణ అనుభవాల పరిశీలన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర టీడీసీఓ చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఏ.పి.టిడ్కో హౌసింగ్ లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకముగా చేపట్టిన హౌసింగ్ డే కార్యక్రమం అమలులో భాగముగా రాజీవ్ కాలనీ దబ్బంద నిర్మాణ ప్రాంతాలను టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు లబ్ధిదారులతో కలిసి పాల్గొనడం జరిగింది.టిడ్కో చైర్మన్ . జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగంగా రాజీవ్ కాలనీలో దబ్బంద లే అవుట్ లను టిడ్కో ఇంజనీరింగ్, జి.వి.యం.సి. యూ.సి.డి కాంట్రాక్టింగ్ ఏజన్సీ సిబ్బందితో కలిసి ప్రత్యేక హౌసింగ్ డే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమములో టిడ్కో హౌసింగ్ లబ్దిదారులు చైర్మన్ కి ఘనముగా ఆహ్వానించడం జరిగింది తదుపరి లబ్దిదారులతో స్వయముగా మాట్లాడి సామూహిక గృహ సముదాయాల నిర్వహణలో వారి యొక్క అనుభవాలను తెలుసుకోవడం జరిగింది. లబ్ధిదారులకు అపార్ట్మెంట్ల నిర్వహణలో అందరూ కలిసి పాటించవలసిన నిబంధనలు చక్కటి వాతావరణంలో అందరూ నివాసం ఉండే విధముగా పరస్పర సహకారం అభివృద్ధి దిశకు అనుగుణముగా ఏర్పాటు చేసుకోవలసిన అసోసియేషన్ పారిశుద్ధ్యం, పరిశుభ్రత, ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో సమిష్టిగా తీసుకోవలసిన చర్యలు గురుంచి సవివరముగా వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో సొంత ఇళ్ళు లేని నిరుపేదలకు సొంత ఆస్థిని కల్పించి మరియు వారికంటూ సమాజములో ఒక గౌరవాన్ని హోదాను ఇవ్వడం అనేది చాలా గర్వకారణమని కనుక అటువంటి గొప్ప నాయకుడే మరలా ముఖ్యమంత్రి అయ్యే విధముగా అందరూ ఆశీర్వదించాలని లబ్ధిదారులను కోరడం జరిగింది. దబ్బంద లో నిర్మాణములో ఉన్నటువంటి 1920గృహ సముదాయాలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి ఇంకనూ పూర్తి స్థాయిలో నిర్మాణం కావలసిన గృహ సముదాయాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ ఏప్రియల్ 30 నాటికి లబ్ధిదారులకు అందించాలని కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారికి అధికారులకు ఆదేశించడం జరిగింది.తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరెంటెన్డింగ్ ఇంజనీర్ డి.నరసింహ మూర్తి, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు ఉమా మహేశ్వరి వారి సహోద్యోగులు సి.ఎల్.టి.సి సభ్యులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారి సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ వేసవిలో అనకాపల్లి మండలంలో ఎక్కడ తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. అనకాపల్లి మండల ఏడవ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ గొర్లిసూరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, మరి కొన్ని పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు తమ తమ ప్రాంతాలలో సమస్యలను సభ దృష్టికి తీసుకువస్తే, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామాలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మంత్రి అమర్నాథ్ అధికారులకు సూచించారు. 32 కోట్ల రూపాయలతో చేపట్టిన కేబి రోడ్ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని ఆయన చెప్పారు. జల జీవన్ మిషన్ కింద 12 కోట్ల రూపాయలతో చేపట్టిన ఇంటింటికి కుళాయిల కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మండలంలో జగనన్న ఇళ్ల కాలనీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. సొంత స్థలాలు ఉన్నవారు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ పథకం త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆయన చెప్పారు. నాడు నేడు పథకం కింద పాఠశాలల అభివృద్ధి కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగిందని, రెండో దశ పనులు త్వరలోనే చేపడతామని ఆయన చెప్పారు. ఎత్తు పరోసా కేంద్రాలు సచివాలయ నిర్మాణ పనులు చాలా వరకు పూర్తయ్యాయని, అన్నింటినీ ఇప్పటికే కొన్ని ప్రారంభించామని, మరికొన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నామని తెలియజేశారు. జిల్లాలో 4.86 కోట్ల రూపాయలతో ఇరిగేషన్ విభాగంలో పలుపనులకు ప్రతిపాదనలు పంపించామని అది త్వరలోనే ఆమోదం వందన ఉన్నాయని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. కాగా కుంచంగి ఎంపీటీసీ వెంకట శివ మృతికి సభ సంతాపం తెలియజేసింది. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు విల్లూరి సూర్య కుమారి, అయితా ఆనంద రామ్ తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో ఆధునికరించిన అనకాపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. సమావేశంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న టమోటా సువ్వుల పంటలు ప్రాంతాలను పరిశీలించామని వ్యవసాయ అధికారులు తెలిపారు. నష్టాన్ని వస్తే ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. రైతు భరోసా కోసం రైతులు ఈకేవైసీ చేసుకోవాలని అన్నారు. పిహెచ్సి పరిధిలో ఉన్న వైద్యులు ఉండాలని తీర్మానం చేయాలని పలువురు ఎంపీటీసీలు కోరారు.

# మహిళలు ఆర్థికంగా బలపడాలి



**విజయనగరం:** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకోవాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. ఈ ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం గత మూడున్నరేళ్లలో చేపట్టిన ఏ పథకాన్నయినా, ప్రయోజనాన్నయినా మహిళల పేరుతోనే అందిస్తున్నారని పేర్కొన్నారు. ఏదైనా మాట ఇస్తే దానిని నిలబెట్టుకునే ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులకు మూడో విడత వై.ఎస్.ఆర్.ఆసరా నిధుల విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ ఏలూరు జిల్లా దెందులూరులో శనివారం ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లాలోని 36,463 స్వయంసహాయక సంఘాల్లోని 3,92,613 మంది మహిళలకు రూ.251.30 కోట్ల మొత్తాన్ని మూడో విడత వై.ఎస్.ఆర్.ఆసరా సహాయంగా అందజేశారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లోని స్వయంసహాయక మహిళలకు రూ.213.32 కోట్లు, పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు రూ.37.98 కోట్లు మూడో విడత సహాయంగా అందజేస్తున్నట్లు జెడ్పీ చైర్మన్ వెల్లడించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో 4.85 లక్షల మంది మహిళలకు రూ.275 కోట్ల మూడో విడత ఆసరా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని, ముఖ్యమంత్రి శ్రీ జగన్ 2019 ఏప్రిల్ నాటికి డ్వాక్రా మహిళలు చెల్లించాల్సి వున్న మొత్తం రుణాలను 4 విడతల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చినమాట ప్రకారం సహాయం అందిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు ఇస్తున్న ముఖ్యమంత్రికి మహిళల అండదండలు, అభిమానం వుండాలన్నారు. మహిళలు రాజకీయంగా కూడా రాణించాలని, వారు సామాజికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వారికి 50 శాతం పదవులు కేటాయించి మహిళా సాధికారిత చేతల్లో నిరూపించారని చెప్పారు.

రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని వర్గాలను సంతృప్తిపరచే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఏదైనా వర్గాల్లో చిన్నచిన్న అసంతృప్తి వున్నప్పటికీ వాటిని తొలగించేవిధంగా చర్యలు చేపడతామన్నారు. అన్ని వర్గాల అండతో ఈ ప్రభుత్వం ఏర్పడిందని, అందరి సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు.

వై.ఎస్.ఆర్.కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పలువురు పాఠశాల విద్యార్థినులకు కంటి అద్దాలను జెడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, మేయర్ విజయలక్ష్మి తదితరులు అందజేశారు. జిల్లాలో ఇప్పటివరకు 3,821 మంది బాలికలకు కళ్లద్దాలను అందజేశామని కంటివెలుగు ప్రత్యేక అధికారి వివరించారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మెప్మా పి.డి. సుధాకర్, డి.ఆర్.డి.ఏ. ఏపిడి సావిత్రి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కండి



**విజయనగరం:** విద్యార్థులు సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో పదోతరగతి పరీక్షలకు సిద్ధం కావాలని, డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం విద్యకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. పదోతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు రాయడంపై మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానికంగా ఒక ఫంక్షన్ హాలులో శనివారం అవగాహనా సదస్సును నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డిప్యుటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ, పదోతరగతి విద్యార్థులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం ఒక కొత్త ఒరవడిగా పేర్కొన్నారు. దీనిని ఏర్పాటు చేసిన మున్సిపల్ విద్యాకమిటీని అభినందించారు. రాష్ట్రప్రభుత్వం విద్యకు, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులకు విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. విద్యకోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా, సమస్తమూ ప్రభుత్వమే అందిస్తోందని చెప్పారు. చక్కని విద్యను అందించడంతోపాటు, మంచి పోషక విలువలతో కూడిన రుచికరమైన భోజనాన్ని కూడా ప్రభుత్వం అందజేస్తోందని చెప్పారు. ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల, బడిపిల్లలంతా శతశాతం భోజనం చేస్తున్నారని అన్నారు. కంటివెలుగు కార్యక్రమం ద్వారా కళ్ల పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి, తమపై తల్లితండ్రులు, గురువులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ, కాలం విలువను తెలుసుకోవడం విజయానికి మేలైన మార్గమని పేర్కొన్నారు. దీనిని గుర్తించగలిగితే, సగం విజయాన్ని సాధించినట్టేనని అన్నారు. ప్రతీ విద్యార్థీ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఏకాగ్రతను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇతర అంశాలకంటే చదువుకే ఎక్కువ విలువనివ్వాలని అన్నారు. కష్టాలకు, వైఫల్యాలకు కృంగిపోకుండా, ఆత్మహత్యల జోలికి వెళ్లకుండా, విశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు. ప్రతీఒక్కరూ ఉన్నత చదువులు చదువుకోవాలని, బాలికలు కూడా చిన్నవయసులోనే పెళ్లి జోలికి పోకుండా కనీసం డిగ్రీవరకు చదువుకొని, ముందుగా తమ కాళ్లమీద తాము నిలబడేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు.

మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రశాంతతను అలవర్చుకోవాలని సూచించారు. ఆందోళన చెందకుండా పదోతరగతి పరీక్షలను రాయాలని కోరారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం ద్వారా తల్లితండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిప్యుటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుకొనే వయసులో కష్టపడితే, జీవితంలో సుఖఃపడతారని అన్నారు. ఈ పదోతరగతి పరీక్షల్లో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ.25వేలు, రెండో విద్యార్థికి రూ.15వేలు, మూడో విద్యార్థికి రూ.10వేలు నగదు బహుమానాన్నిఇస్తానని ప్రకటించారు.

ఈ సదస్సులో జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి, ఉప విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.తిరుపతినాయుడు, విద్యాకమిటీ సభ్యులు సంతోషికుమారి, బి.పద్మావతి, టి.సంధ్యారాణి, పార్టీ నాయకులు ఆశపు వేణు, ఉపన్యాసకులు రవికె మండా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్లపై కేంద్రం కీలక ప్రకటన




పాత, కొత్త పింఛను విధానాలపై కేంద్రం మల్లగుల్లాలు పడుతోంది. నేషనల్ పెన్షన్ సిస్టం పేరిట మోడీ సర్కారు నూతనంగా ప్రవేశపెట్టిన పెన్షన్ పద్ధతిపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెదవి విరుస్తున్నాయి. ఓల్డ్ పెన్షన్ విధానం వైపు మొగ్గు చూపుతున్నాయి. ఈ సందర్భంగా పరిస్థితులను చక్కదిద్దడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ చర్యలు చేపట్టింది. వాటిని పార్లమెంటులో నిన్న వివరించింది.

**పాత, కొత్త పెన్షన్ సిస్టమ్స్:** ఆర్థిక కార్యదర్శి టివి సోమనాథన్ నేతృత్వంలో ఓ కమిటీని నియమించనున్నట్లు లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న ప్రకటించారు. పాత, కొత్త పింఛను విధానాలను ఈ ప్యానెల్ మళ్లీ పరిశీలించనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల అవసరాలు మరియు ఆర్థిక ఖర్చుల మధ్య సమతుల్యతను సాధించే విధానంపై కమిటీ పనిచేస్తుందని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించే మార్పులను అధ్యయనం చేయనున్నట్లు చెప్పారు.

**ఓపిఎస్ వైపు బీజేపీ యేతర రాష్ట్రాల అడుగులు:** తాజాగా బీజేపీ యేతర పాలనలోని 5 రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని అవలంభిస్తున్న నేపథ్యంలో కమిటీ ఏర్పాటు నిర్ణయం వెలువడినట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఈ ప్యానెల్ ఏర్పాటు చేసినట్లు మంత్రి చెబుతున్నారు. 64 సవరణలతో ఆమోదించబడిన ఆర్థిక బిల్లు, 2023 పరిశీలన సందర్భంగా మాట్లాడుతూ ఆమె ఈ ప్రకటన చేశారు.

ఓపిఎస్ అనుసరిస్తున్న రాష్ట్రాలివే.. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ లు.. అధిక ప్రయోజనాలను అందించే పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్)కి తిరిగి మళ్లాయి. మహారాష్ట్రలోని బిజెపి -సేన (షిండే వర్గం) ప్రభుత్వం కూడా ఎన్‌పిఎస్ కింద ఉన్నవారికి ఓపిఎస్ బెనిఫిట్స్ ను విస్తరించడానికి ఇటీవల సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది.

**ఇదీ ఓపిఎస్ బెనిఫిట్:** జనవరి 1, 2004 తర్వాత రిక్రూట్ అయిన ఉద్యోగులకు సంబంధించి ఓపిఎస్‌ని పునరుద్ధరించే ప్రతిపాదన ఏదీ పరిశీలించడం లేదని ఈ నెల ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేసింది. అయితే డిసెంబర్ 2003లో నోటిఫికేషన్ వెలువడిన పోస్టుల్లో చేరిన సిబ్బందికి మాత్రం వన్-టైమ్ ఆప్షన్ ను అనుమతించింది. ఓపిఎస్ కింద, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా తీసుకున్న జీతంలో 50 శాతాన్ని నెలవారీ పెన్షన్‌గా పొందుతారు. దీనితోపాటు కరువుభత్యం రేట్ల పెంపుతో ఆ మొత్తం పెరుగుతూనే ఉంటుంది.

**కొత్తగా జిపిఎస్‌తో ముందుకొచ్చిన ఏపీ:** ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్‌సిపీ ప్రభుత్వం ఓపిఎస్, ఎన్‌పిఎస్‌లోని అంశాలను పరిశీలించి గ్యారంటీడ్ పెన్షన్ స్కీమ్(జిపిఎస్)ను ప్రతిపాదించింది. ఈ నమూనాను ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు అన్వేషిస్తున్నారని ఓ ప్రముఖ వార్తా సంస్థ గత నెలలో నివేదించింది. దీని ప్రకారం ఉద్యోగులు ప్రతి నెలా వారి ప్రాథమిక జీతంలో 10 శాతం జమ చేస్తే, చివరి జీతంలో 33 శాతం గ్యారెంటీ పెన్షన్ పొందవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం సహకారం అందిస్తుంది. ఒకవేళ సిబ్బంది 14 శాతం అధికంగా కంట్రిబ్యూట్ చేసేందుకు సిద్ధమైతే చివరి వేతనంలో 40 శాతం పింఛను లభిస్తుంది.

# ఏపి ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా బిఈడి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఎడ్‌సెట్ 2023 ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ జారీ చేసినట్లు కన్వీనర్ ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రియల్ 23వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. రూ 1000 అపరాధ రుసుముతో మే 2వ తేదీ వరకు, రూ 2000 అపరాధ రుసుముతో మే 10వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ప్రవేశ పరీక్షను మే 20న రాష్ట్ర వ్యాప్తంగా 24 జిల్లాల పరిధిలో 36 నగరాలలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షను నిర్వహిస్తారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ 450, బిసి అభ్యర్థులు రూ 500, జనరల్ విభాగాల అభ్యర్థులు రూ 600 దరఖాస్తు రుసుముగా చెల్లించి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు సత్వరం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు విధానం, ఇతర సమాచారం కోసం https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

# నేడు, రేపు కాలనీ వినాయకుడికి ప్రత్యేక పూజలు

**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామంలోని తారకరామా కాలనీలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో ధ్వజస్తంభం నెలకొల్పుతున్న సందర్భంగా నేటి ఆదివారం మరియు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. అలాగే సోమవారం నాడు ధ్వజస్తంభాన్ని నెలకొల్పి భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488